**విలేకరులు కావలెను**

కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 9700370499

సీనియర్ జర్నలిస్ట్. ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు



విజయ **సారథి**

RNI / APTEL/2015/64956

తెలుగు దినపత్రిక



**టీవీ రిపోర్టర్లు కావలెను**

రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్న వారు వెంటనే సం॥ సెల్ నెం: 9700370499

A.P VISION TV

యండి. పి.వెంకటేశ్వర్లు



చీఫ్ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు | బుధవారం 06-08-2025 | సంపుటి : 11 | సంచిక : 183 | పేజీలు : 8 | వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.


# దేశానికి ఆదర్శంగా పి-4 కార్యక్రమం

**పేదరిక నిర్మూలనలో అతిపెద్ద ముందడుగు**

**సాయం కోసం ఎవ్వరినీ బలవంతం చేయొద్దు**

**అధికారులకు సిఎం చంద్రబాబు సూచన**





అమరావతి,ఆగస్టు 5: పేదరిక నిర్మూలనకు రాష్ట్రంలో చేపట్టిన పీ-4 కార్యక్రమం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. బంగారు కుటుంబాలకు మెరుగైన జీవన ప్రమాణాలే లక్ష్యమని చెప్పారు. సచివాలయంలో పీ-4 కార్యక్రమంపై మంత్రి పయ్యావుల కేశవ్, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పీ-4 కార్యక్రమాన్ని ఈ నెల 19 నుంచి అమలు చేయాలని నిర్ణయించినట్లు- సీఎం తెలిపారు. మార్గదర్శుల ఎంపికలో ఎక్కడా వ్యతిరేకత రాకూడదన్నారు. మార్గదర్శుల నుంచి చిన్న ఆసరా పేదలకు కొండంత అండ అవుతుంది. బంగారు కుటుంబాలకు కావాల్సింది భావోద్వేగాలతో కూడిన బంధం, చేయూత మాత్రమే. సీఎస్ఆర్ నిధులతో బిల్ గేట్స్‌తో పాటు- వేదాంత లాంటి సంస్థలు పనిచేస్తున్నాయి. వీటికి మించి కుటు-ంబాలను ఆదుకోవడటమే లక్ష్యంగా పీ-4 కార్యక్రమం చేపట్టాం. ప్రజలే ఆస్తిగా జీరో పావర్టీ మిషన్ అమలు చేస్తున్నాం. బంగారు కుటు-ంబాలను ఆదుకోవడంలో మార్గదర్శుల ఎంపిక పూర్తిగా స్వచ్ఛందంగానే జరుగుతుంది. ఎక్కడా ఎవరినీ బలవంతం చేయొద్దని అన్నారు. మంచి కార్యక్రమాలు అడ్డుకునేందుకు కొందరు ప్రయత్నిస్తారు. ప్రజల్లో దీనిపై వ్యతిరేకత తెచ్చేందుకు ప్రయత్నాలు చేస్తారు. గతంలో జన్మభూమి, శ్రమదానం ఇలా ఏ కార్యక్రమం చేపట్టినా ఇదే విధంగా విమర్శించారు. కొందరికి ఆర్థిక వనరులున్నా పేదల్ని ఆదుకోవడానికి మనసు రాదు. కొందరికి మనసు ఉన్నా సమయం ఉండకపోవచ్చు. అలాంటి వారిని గుర్తించాలి. ఇవాళ బంగారు కుటుంబంలో సాయం పొందిన వారే.. రేపు మార్గదర్శి అవ్వొచ్చు. ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు అందుకుంటూనే బంగారు కుటుంబాలకు పీ-4 ద్వారా అదనపు సాయం అందుతుంది. విదేశాల్లో ఉన్న ఎన్ఆర్ఐలు, పారిశ్రామిక వేత్తలను కలిసి వారిలో ఆలోచనలు రేకెత్తించాలని అన్నారు. ఇప్పటి వరకు 9,37,913 బంగారు కుటుంబాల ఎంపిక పూర్తయింది. 1,03,938 మందిని మార్గదర్శులుగా గుర్తించాం. రాష్ట్రవ్యాప్తంగా 10లక్షల కుటు-ంబాలకు ఉన్న అవసరాలను ప్రాధాన్యత క్రమంలో గుర్తించాం. 11 ప్రశ్నలతో వివరాలు నమోదు చేసి ఏఐతో విశ్లేషించాం. 31 శాతం మంది ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, 22 శాతం మంది వైద్య చికిత్సలకు సంబంధించి, 9 శాతం మంది తమ చిన్న చిన్న వ్యాపారాలను మరింత పెంచుకోవడానికి అవకాశం కల్పించాలని కోరారు. బంగారు కుటు-ంబాలను దత్తత తీసుకోవడంతోపాటు- గ్రామాలు, మండలాల వారీగా దత్తత తీసుకునేందుకు కొందరు ముందుకొస్తున్నారు. నేను 250 కుటు-ంబాలను దత్తత తీసుకోవడంతోపాటు- ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు అమలు చేస్తున్నాంఅని సీఎం చంద్రబాబు తెలిపారు.

## మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన పొడిగింపు

**తీర్మానాన్ని ఆమోదించిన రాజ్యసభ**



న్యూఢిల్లీ,ఆగస్టు 5: ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనను మరో ఆరు నెలలు పొడిగించేందుకు మార్గం సుగమం అయింది. మంగళవారం రాజ్యసభ ఈ తీర్మానాన్ని ఆమోదించింది. ఉదయం, ప్రతిపక్షాల తీవ్ర నినాదాల మధ్య కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ తీర్మానాన్ని ఎగువ సభలో ప్రవేశపెట్టారు. ఫిబ్రవరి 13న రాష్ట్రపతి రాజ్యాంగంలోని ఆర్టికల్ 356 కింద జారీ చేసిన మణిపూర్‌కు సంబంధించి ప్రకటన అమలులో కొనసాగింపు కింద అనే చట్టబద్ధమైన తీర్మానాన్ని సభ ఆమోదించింది. ఇప్పటికే జూలై 30న, మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనను పొడిగించేందుకు లోక్‌సభ తీర్మానాన్ని ఆమోదించిన సంగతి తెలిసిందే. ఎన్ బిరేన్ సింగ్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన కొన్ని రోజుల తర్వాత, ఫిబ్రవరి 13న మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించారు. దాదాపు రెండు నెలలుగా రాష్ట్రాన్ని పీడిస్తున్న హింస, రాజకీయ అస్థిరత మధ్య సింగ్ రాజీనామా చేశారు. దీంతో రాజ్యాంగంలోని ఆర్టికల్ 356 కింద అమలులోకి వచ్చే ఈ నిర్ణయం ప్రకారం.. రాష్ట్రపతి పాలన పొడగించారు. కేంద్ర హోం మంత్రి త్వ శాఖ జారీ చేసిన భారత గెజి ట్‌లో ప్రచురించబడిన ఈ ప్రకటన, మణిపూర్ శాసనసభ అధికారాలను పార్లమెంటుకు బదిలీ చేస్తుందని, రాష్ట్ర ప్రభుత్వ అధికారాన్ని సమర్థవంతంగా నిలిపి వేస్తుందని పేర్కొంది.

## సార్వభౌమాధికార దేశాలకు బెదిరింపులా.. భారత్‌కు బాసటగా అమెరికాపై రష్యా నిప్పులు

మాస్కో: రష్యా నుంచి పెద్ద మొత్తంలో చమురు కొనుగోలు చేస్తున్న భారత్‌పై ప్రస్తుతం ఉన్న 25 శాతం సుంకాలను రాబోయే 24 గంటల్లో మరింత పెంచుతామని ట్రూత్ సోషల్ వేదికగా ఆమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బెదిరింపులకు దిగడంపై మాస్కో మండిపడింది. భారత్‌పై వాణిజ్యపరంగా ఒత్తిడిని పెంచుతోందని విమర్శించింది. సార్వభౌమ దేశాలకు తమ వాణిజ్య భాగస్వాములను సొంతంగా ఎంచుకునే హక్కు ఉంటుందని స్పష్టం చేసింది.అమెరికా హెచ్చరికలపై క్రెమ్లిన్ ప్రతినిధి డిమిత్రి పెస్కోవ్ మీడియాతో మాట్లాడుతూ, రష్యాతో వాణిజ్యం నిలిపివేయాలని సార్వభౌమ దేశాలపై ఒత్తిడి తేవడం చట్టవిరుద్ధమని మండిపడ్డారు. ఆయా దేశాలకు తమ భాగస్వాములను ఎంచుకునే హక్కు ఉంటుందని, అలాంటి బెదిరింపులు తగదని అన్నారు. రష్యా వాణిజ్య భాగస్వాములపై ఒత్తిడి తేవడం బెదిరింపులు కిందకే వస్తుందన్నారు. 'సార్వభౌమాధికార దేశాలు వాణిజ్యం, సహకారం కోసం తమ భాగస్వాముల ఎంచుకుంటాయి. అవి ఆయా దేశాల ప్రయోజనాలకు అనుగుణంగా ఉంటాయి' అని ఆయన చెప్పారు.



**ట్రంప్ హెచ్చరిక.. భారత్ దీటుగా జవాబు** :భారత్‌కు ట్రంప్ సోమవారంనాడు తాజా హెచ్చరికలు చేశారు. 'భారత్ పెద్దఎత్తున రష్యా చమురును కొనుగోలు చేయడం మాత్రమే కాదు, కొనుగోలు చేసిన దానిలో ఎక్కువ భాగం భారీ లాభాల కోసం బహిరంగ మార్కెట్లో అమ్ముకుంటోంది. రష్యా వార్ మిషన్‌లో ఎంతమంది చనిపోయారో వాళ్లకు పట్టింపు లేదు. ఆ కారణంగా అమెరికాకు చెల్లించే టారిఫ్‌లను గణనీయంగా పెంచుకుంటూ వెళ్తున్నాను' అని అన్నారు. ట్రంప్ ఆరోపణలపై భారత ప్రభుత్వం దీటుగా జవాబిచ్చింది. ఇండియాను అకారణంగా టార్గెట్ చేస్తూ మాట్లాడటం సరికాదని విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది.

## తెలంగాణ స్థానిక కోటాపై సుప్రీంకోర్టులో కీలక విచారణ

ఢిల్లీ, ఆగస్టు 5 : తెలంగాణ స్థానిక కోటాపై సుప్రీంకోర్టులో కీలక విచారణ కొనసాగుతోంది. స్థానికులు నాలుగేళ్లు వరుసగా తెలంగాణలో చదవకపోయిన స్థానిక కోటా వర్తిస్తుందన్న తెలంగాణ హైకోర్టు తీర్పుపై రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. 10వ, 11వ తరగతులకే బయటకు వెళ్లిన విద్యార్థులకు అన్యాయం చేయరాదని సుప్రీంకోర్టు సీజేఐ బీఆర్ గవాయ్ వ్యాఖ్యానించారు.దుబాయ్ లాంటి ప్రాంతాలకు ఇంటర్ చదువుకోడానికి వెళ్లిన విద్యార్థులకు కోటా వర్తించదంటే ఎలా అని సీజేఐ ప్రశ్నించారు. విద్యార్థి తెలంగాణలో పుట్టి, చదివితే .. 2 సంవత్సరాలు బయట చదివినంత మాత్రాన తెలంగాణ కోటా వర్తించదంటే ఎలా అని నిలదీశారు. ఇతర రాష్ట్రాల విద్యార్థులు ఎటూ స్థానిక కోటా కిందకు రారని స్పష్టం చేశారు. నాలుగు సంవత్సరాల చదువు లేదా నివాసం ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం స్థానికత ఖరారు చేసిందని తెలంగాణ ప్రభుత్వం తరఫున న్యాయవాది సింఘ్వీ న్యాయస్థానానికి వివరించారు. 2024లో తీసుకువచ్చిన నిబంధనను 2028కి వర్తింపజేస్తే సరిపోతుందని సీజేఐ పేర్కొన్నారు. స్థానికత నిబంధనల కారణంగా తెలంగాణ విద్యార్థుల హక్కులకు అన్యాయం జరగకూడదని సీజేఐ బీఆర్ గవాయ్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

## రాఘవేంద్ర స్వామి ఆరాధనకు సీఎం చంద్రబాబుకు ఆహ్వానం



మంత్రాలయం(విజయసారథి):మంత్రాలయంలోని శ్రీ రాఘవేంద్ర స్వామి 354వ ఆరాధన ఉత్సవాలకు సీఎం చంద్రబాబు నాయుడును ఆహ్వానించారు. మఠం సహాయ మేనేజర్ ఐపీ నరసింహామూర్తి, అనంత్ పురానిక్ కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. పరిమళ ప్రసాదం, జ్ఞాపికను అందించారు. శాలువాతో సీఎం చంద్రబాబును సత్కరించారు. అనంతరం పీఠాధిపతి ఫోన్‌లో సీఎంతో మాట్లాడి ఆహ్వానించారు.

## ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చాం... ప్రజలు మెచ్చుకునేలా సేవలను విస్తరించాం...

**విశాఖ పర్యటనలో విలేకరులతో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్**

**రేషన్ మాఫియాపై ఉక్కుపాదం మోపాం... ఎఫ్.పి. వ్యవస్థను బలోపేతం చేశాం**

**నాలుగు కోట్ల మందికి రేషన్ ఇస్తున్నాం.. కోటి మందికి దీపం ద్వారా లబ్ధి చేకూరుస్తున్నాం**

**ఆగస్టు 25న రాష్ట్ర వ్యాప్తంగా పండగ వాతావరణంలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేస్తాం.**

**జీసీసీతో అనుసంధానమై గిరిజన ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెటింగ్ కల్పిస్తాం**

**ఎన్.టి.ఆర్. జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా డిజిటల్ వాలెట్ విధానాన్ని ప్రవేశ పెడుతున్నాం**

విశాఖపట్టణం(విజయసారథి):కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పంపిణీ వ్యవస్థలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చామని, ప్రజలు మెచ్చుకునే రీతిలో సేవలను విస్తరించామని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. ఉమ్మడి విశాఖ జిల్లా పర్యటనలో భాగంగా మంగళవారం కలెక్టరేట్ వీసీ హాలులో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఏడాది కాలంలో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. ప్రజలకు అందాల్సిన రేషన్ బియ్యం పక్కదారి పట్టడాన్ని గుర్తించి కట్టడి చేశామని, తప్పు చేసిన వారిపై కఠిన చర్యలకు ఉపక్రమించామని పేర్కొన్నారు. చట్టంలో మార్పులు తీసుకొచ్చామని గుర్తు చేశారు. విజిలెన్స్ తనిఖీలను పెంచామని, లీగల్ మెట్రాలజీ కార్యకలాపాలను విస్తృతం చేశామని వెల్లడించారు. అదనంగా ఆర్థిక భారం పడుతున్నప్పటికీ రేషన్ దుకాణాలను అందుబాటులోకి తీసుకొచ్చామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు కోట్ల మందికి రేషన్ సరకులు అందజేస్తున్నామని, దీపం-2 పథకంలో భాగంగా కోటి మందికి లబ్ధి చేకూరుస్తున్నామని పేర్కొన్నారు. నెలలో 15 రోజుల రేషన్ దుకాణాల ద్వారా నాణ్యమైన సరకులు అందిస్తున్నామని, 65 ఏళ్లు దాటిన వృద్ధులకు, వికలాంగులకు నెలాఖరున ఇంటి వద్దకే తీసుకెళ్లి రేషన్ అందజేస్తున్నామని స్పష్టం చేశారు. ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు అందజేస్తున్నామని, రాయితీ సొమ్ము వెనువెంటనే జమ అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.పైలెట్ ప్రాజెక్టులో భాగంగా ఎన్.టి.ఆర్. జిల్లాలో డిజిటల్ వాలెట్ విధానంప్రజా పంపిణీ వ్యవస్థలో తీసుకొచ్చిన సంస్కరణల్లో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి సూచనల మేరకు దేశంలోనే మొదటిగా ఎన్.టి.ఆర్. జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా డిజిటల్ వాలెట్ విధానాన్ని అందుబాటులోకి తీసుకురాబోతున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. దీనిలో భాగంగా గ్యాస్ సిలిండర్ ధరకు తగ్గట్టుగా రూ.851 విలువ గల ప్రత్యేక కూపన్ లు ఇస్తామని, దాని ద్వారా వారు బుకింగ్ చేసుకుంటారని చెప్పారు. ఈ విధానం విజయవంతం అయితే కోటి మందికి డైరెక్టు పేమెంట్ చేసే విధానాన్ని అంతటా అమలు చేస్తామని పేర్కొన్నారు.ఏజెన్సీ పర్యటనలో ఎన్నో విషయాలు తెలిశాయి.ఉమ్మడి విశాఖపట్టణం పరిధిలోని ఏజెన్సీ ప్రాంత క్షేత్రస్థాయి పర్యటనలో ఎన్నో విషయాలు మా దృష్టికి వచ్చాయని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. పాడేరు, అనంతగిరి పర్యటనలో ప్రజా పంపిణీ వ్యవస్థపై ప్రజలు హర్షం వ్యక్తం చేశారని తెలిపారు. అయితే కొండవాలు ప్రాంతాల్లో రేషన్ దుకాణానికి మూడు కిలో మీటర్ల దూరం దాటిన గ్రామాల్లో కొన్ని ఇబ్బందులు ఉన్నాయని, వాటిని అధిగమించేందుకు ఇప్పటికే 69 సబ్ డిపోలను అందుబాటులోకి తీసుకొచ్చామని పేర్కొన్నారు. ఇలాంటి క్లిష్టమైన సమస్యలు భవిష్యత్తులో కూడా ఉద్భవిస్తే ఇప్పటికే పలుమార్లు సమాలోచనలు జరిపి చర్చించిన విధంగా ముఖ్యమంత్రి ఆమోదంతో నగదు చెల్లింపు విధానాన్ని ప్రవేశపెట్టేందుకు యోచిస్తామని స్పష్టం చేశారు. అలాగే జీసీసీతో అనుసంధానం అవుతామని, వివిధ గిరిజన ఉత్పత్తులను 29,500 రేషన్ దుకాణాల ద్వారా తక్కువ ధరకు విక్రయిస్తామని చెప్పారు. గిరిజన ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెటింగ్ కల్పిస్తామని మంత్రి ఉద్ఘాటించారు.ఆగస్టు 25న రాష్ట్ర వ్యాప్తంగా పండగ వాతావరణంలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేస్తాంరాష్ట్ర ప్రజలకు మరింత నాణ్యమైన రీతిలో సేవలను అందించేలా కార్యాచరణ రూపొందించామని, దానిలో భాగంగా ఆగస్టు 25వ తేదీన పండగ వాతావరణంలో స్మార్ట్ కార్డులను పంపిణీ చేస్తామని మంత్రి పేర్కొన్నారు. ఇప్పటికే రేషన్ తీసుకుంటున్న అందరితో పాటు కొత్తవారికి కూడా ఈ కార్డులను అందజేస్తామని చెప్పారు. సాంకేతిక సాయంతో పారదర్శకతకు పెద్దపీట వేస్తూ ఈ విధానాన్ని అమలు చేస్తామని వివరించారు. ప్రజలకు మరింత నాణ్యమైన సేవలను అందించేందుకు సమిష్టి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.విలేకరుల సమావేశంలో ఆయనతో పాటు పౌర సరఫరాల శాఖ కమిషనర్ సౌరభ్ గౌర్, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, డీసీసీబీ ఛైర్మన్ కోన తాతారావు, జీవీఎంసీ డిప్యూటీ మేయర్ నల్లి గోవిందరెడ్డి పాల్గొన్నారు.



## సంపాదకీయం

బుధవారం 06-08-2025

# ట్రంప్ తెంపరితనం...

ట్రంప్ నాలుక ఎప్పుడు మడతెట్టేస్తాడో ఎవరికీ తెలియదు.. ఏం మాట్లాడుతాడో అర్థం కాదు. అమెరికా ఫస్ట్ అనే నినాదంతో అమెరికా తప్ప ఇతర ఏ దేశంపైన అయినా తన నోటిదూల వ్యక్తం చేస్తుంటాడు. తాజాగా భారత్ పైనే అదే అసహనాన్ని వెళ్లగక్కాడు.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల భారత ఆర్థిక వ్యవస్థపై చేసిన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా పెద్ద చర్చకు దారితీశాయి. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా పేరుపొందిన భారతదేశాన్ని "డెడ్ ఎకానమీ" అని ఆయన వ్యాఖ్యానించడం చాలామందిని ఆశ్చర్యపరిచింది.భారత ప్రధాని నరేంద్రమోదీ నాకు మంచి మిత్రుడు. భారత్ అమెరికాకు మంచి మిత్ర దేశం.. రెండు దేశాల మధ్య వాణిజ్యం, వ్యాపారంతోపాటు సైనిక సహకారం బాగుంది' ఇదీ మొన్నటి వరకు ట్రంప్ పలికిన చిలుక పలుకులు. కానీ, ఇప్పుడు భారత్ అన్నా.. మోదీ అన్నా ట్రంప్ నిప్పులు చెరుగుతున్నారు. ఉరిమి చూస్తున్నారు. భారత్‌తో దోస్తీ కటీఫ్ చేసి.. పాకిస్తాన్‌తో మిత్రుత్వం పెంచుకుంటున్నారు. ఇక ప్రతీకార సుంకాలు భారీగా విధించారు. దీంతో భారత్, పాక్ సంబంధాలు దెబ్బతింటున్నాయి. ఈనేపథ్యంలో అసలు ట్రంప్‌కు కోపం ఎందుకు అన్న చర్చ జరుగుతోంది.ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక శక్తిగా భారత్ ఎదుగుతుండటం అమెరికాకు ఒక సవాలుగా మారింది. భారత్ వేగవంతమైన ఆర్థిక వృద్ధి, స్వతంత్ర విదేశాంగ విధానం, ఆంక్షలను ఎదుర్కొనే సామర్థ్యం ట్రంప్‌కు ఆందోళన కలిగిస్తోంది. గతంలో వాజ్‌పేయి ప్రభుత్వం ఫోఖ్రాన్ అణు పరీక్షల సమయంలో అమెరికా ఆంక్షలను సమర్థవంతంగా ఎదుర్కొన్నట్లే, ప్రస్తుతం కూడా భారత్ ఈ ఆంక్షలను బలంగా ఎదుర్కొంటోంది.భారత ప్రధాని నరేంద్రమోదీ నాకు మంచి మిత్రుడు. భారత్ అమెరికాకు మంచి మిత్ర దేశం.. రెండు దేశాల మధ్య వాణిజ్యం, వ్యాపారంతోపాటు సైనిక సహకారం బాగుంది' ఇదీ మొన్నటి వరకు ట్రంప్ పలికిన చిలుక పలుకులు. కానీ, ఇప్పుడు భారత్ అన్నా.. మోదీ అన్నా ట్రంప్ నిప్పులు చెరుగుతున్నారు. ఉరిమి చూస్తున్నారు. భారత్‌తో దోస్తీ కటీఫ్ చేసి.. పాకిస్తాన్‌తో మిత్రుత్వం పెంచుకుంటున్నారు. ఇక ప్రతీకార సుంకాలు భారీగా విధించారు. దీంతో భారత్, పాక్ సంబంధాలు దెబ్బతింటున్నాయి. అసలు ట్రంప్‌కు కోపం ఎందుకు అన్న చర్చ జరుగుతోంది.భారత్, అమెరికా మధ్య సంబంధాలు చారిత్రకంగా సమతుల్యంగా సాగుతున్నప్పటికీ, ఇటీవలి కాలంలో డొనాల్డ్ ట్రంప్ నాయకత్వంలో అమెరికా, భారత్‌పై కోపంతో కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. భారత్ ఆర్థిక వృద్ధి, విదేశాంగ విధానం, వాణిజ్య ఒప్పందాలపై స్వతంత్ర నిర్ణయాలు తీసుకోవడం వంటి అంశాలు ఈ ఉద్రిక్తతకు కారణాలుగా కనిపిస్తున్నాయి.అమెరికా డెయిరీ ఉత్పత్తులను భారత్ కొనుగోలు చేయడానికి నిరాకరించడం ట్రంప్ కోపానికి ఒక ముఖ్య కారణం. చైనా అమెరికా డెయిరీ ఉత్పత్తులను కొనుగోలు చేయకపోవడంతో, భారత్‌ను కొత్త మార్కెట్‌గా చూసిన అమెరికా, ఈ విషయంలో నిరాశకు గురైంది. అమెరికాలో పశువులకు మాంసాహార ఆహారం ఇవ్వడం వల్ల ఉత్పత్తి అయ్యే పాల ఉత్పత్తులు భారత సాంస్కృతిక, ఆహార ఆచారాలకు అనుగుణంగా లేకపోవడంతో ప్రధాని మోదీ ఈ ఒప్పందాన్ని తిరస్కరించారు. ట్రంప్ దీనిని అమెరికా ఆర్థిక ప్రయోజనాలకు అడ్డంకిగా భావించారు.రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయడం అమెరికాకు మరో కీలక సమస్యగా మారింది. రష్యా?ఉక్రెయిన్ యుద్ధంలో రష్యాకు ఆర్థికంగా మద్దతు ఇస్తున్న దేశంగా భారత్‌ను అమెరికా దృష్టిలో ఉంచింది. ఈ యుద్ధం ఆగితే ఉక్రెయిన్‌లోని అరుదైన ఖనిజాలను స్వాధీనం చేసుకోవాలన్న ట్రంప్ ఆలోచనకు భారత్ అడ్డంకిగా కనిపిస్తోంది. భారత్ యొక్క ఈ విదేశాంగ విధానం, తన శక్తి అవసరాలను స్వతంత్రంగా నిర్వహించుకునే ప్రయత్నంగా ఉన్నప్పటికీ, అమెరికా దీనిని తమ భౌగోళిక రాజకీయ లక్ష్యాలకు వ్యతిరేకంగా భావిస్తోంది.పాకిస్తాన్‌లోని అణ్వాయుధాలపై అమెరికా పెట్టిన నియంత్రణ ఆపరేషన్ సిందూర్ ద్వారా బహిర్గతమవడం అమెరికాకు, ముఖ్యంగా ట్రంప్‌కు తీవ్ర ఆఘాతం కలిగించింది. ఈ ఆపరేషన్ ద్వారా అమెరికా రహస్య ఎజెండా బయటపడడంతో, భారత్ దాని విదేశాంగ విధానంలో మరింత జాగ్రత్తగా వ్యవహరిస్తోంది. ఈ సంఘటన భారత్?పాకిస్తాన్ సంబంధాల్లో అమెరికా పాత్రను ప్రశ్నార్థకం చేసింది, ఫలితంగా ట్రంప్ భారత్‌పై కోపాన్ని మరింత పెంచింది.భారత్?పాకిస్తాన్ యుద్ధాన్ని ఆపివేయడంలో తామే కీలక పాత్ర పోషించామని ట్రంప్ పదే పదే చెప్పుకుంటున్నారు. భారత్ ప్రధాని మోదీ ఈ విషయంలో మూడో దేశం జోక్యం లేదని పార్లమెంటులో స్పష్టం చేశారు. ఈ ప్రకటన ట్రంప్ వ్యక్తిగత గౌరవాన్ని దెబ్బతీసింది. భారత్ ఈ స్వతంత్ర ధోరణి, అమెరికా ఆధిపత్య ఆలోచనలకు వ్యతిరేకంగా ఉండటం ట్రంప్ కోపానికి మరో కారణంగా మారింది.అమెరికా వాణిజ్య ఒప్పందాల్లో తన షరతులను రుద్దేందుకు ప్రయత్నించినప్పటికీ, భారత్ తన ఆర్థిక ప్రయోజనాలను కాపాడుకోవడంలో దృఢంగా ఉంది. ఈ నేపథ్యంలో, ట్రంప్ భారత ఉత్పత్తులపై 25 శాతం టారిఫ్ విధించారు. అయితే, భారత్ ఈ ఆంక్షలను సమర్థవంతంగా ఎదుర్కొంటూ, పరస్పర ప్రయోజనాల ఆధారంగా మాత్రమే ఒప్పందాలకు సిద్ధమని స్పష్టం చేసింది. ఈ ధోరణి ట్రంప్‌కు మరింత కోపం తెప్పించింది.ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక శక్తిగా భారత్ ఎదుగుతుండటం అమెరికాకు ఒక సవాలుగా మారింది. భారత్ వేగవంతమైన ఆర్థిక వృద్ధి, స్వతంత్ర విదేశాంగ విధానం, ఆంక్షలను ఎదుర్కొనే సామర్థ్యం ట్రంప్‌కు ఆందోళన కలిగిస్తోంది. గతంలో వాజ్‌పేయి ప్రభుత్వం ఫోఖ్రాన్ అణు పరీక్షల సమయంలో అమెరికా ఆంక్షలను సమర్థవంతంగా ఎదుర్కొన్నట్లే, ప్రస్తుతం కూడా భారత్ ఈ ఆంక్షలను బలంగా ఎదుర్కొంటోంది.

# సింధూ జలాలపై విద్యుత్ ప్రాజెక్టులు

శ్రీనగర్, ఆగస్టు 5, జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాంలో యాత్రీకులపై ఏప్రిల్ 22న ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. 26 మందిని హతమార్చారు. ఈ ఘనతో భారత్‌తోపాటు యావత్ ప్రపంచం ఉలిక్కిపడింది. అయితే ఈ దాడిని నిరసగా మోదీ భారత్?పాక్ మధ్య ఉన్న సిందూ జలాల ఒప్పందాన్ని హెల్డ్‌లో పెట్టింది. ఆ తర్వాత నుంచి మోదీ పాకిస్తాన్‌ను ఓ ఆటాడుకుంటున్నారు. మోదీ తీసుకున్న తాజా నిర్ణయం అంతర్జాతీయ రాజకీయాల్లోనూ, దేశీయ శక్తి అవసరాల్లోనూ కీలకమైనది. సిందూ జలాల ఒప్పందం ప్రస్తుతం స్తంభించిన నేపథ్యంలో, భారత్‌కు కేటాయించిన 20 శాతం జలాలను సమర్థవంతంగా వినియోగించుకునేందుకు చినాబ్ నదిపై సబల్‌పూర్ జలవిద్యుత్ కేంద్రం నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధమయ్యాయి. ఈ నిర్ణయం ద్వారా భారత్ శక్తి ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడమే కాక, పాకిస్తాన్‌తో జలవివాదాల్లో వ్యూహాత్మక ఆధిక్యత సాధించాలని మోదీ లక్ష్యంగా పెట్టుకున్నారు1960లో భారత్, పాకిస్తాన్ మధ్య కుదిరిన సిందూ జలాల ఒప్పందం ప్రకారం, సిందూ నది, దాని ఉపనదులైన రావి, బియాస్, సట్లెజ్, చినాబ్, ఝీలం, ఇండస్ నదుల జలాలను ఇరు దేశాలు పంచుకోవాలి. ఈ ఒప్పందంలో చినాబ్ నది జలాల్లో భారత్‌కు 20 శాతం, పాకిస్తాన్‌కు 80 శాతం వాటా కేటాయించబడింది. అయితే, ఒప్పందంలోని క్లాజ్?6 ప్రకారం, భారత్‌లో ప్రవహించే ఈ నదుల్లో పూడిక తీసినా, జలవిద్యుత్ కేంద్రాలు నిర్మించినా పాకిస్తాన్ అనుమతి తప్పనిసరి. ఈ నిబంధన భారత్‌కు పెద్ద సవాల్‌గా మారింది. ప్రస్తుతం ఒప్పందం స్తంభించిన నేపథ్యంలో, పాకిస్తాన్ జలవనరుల వినియోగంపై అడ్డంకులు సృష్టిస్తోందని భారత్ ఆరోపిస్తోంది. ఈ నేపథ్యంలో అవసరమైనప్పుడు నీరు విడుదల చేయకపోవడం, అనవసర సమయంలో వరదలను సృష్టించడం వంటి చర్యలతో భారత్ ఇప్పుడు పాకిస్తాన్‌పై వ్యూహాత్మకంగా ఒత్తిడి తెస్తోంది. ఈ పరిస్థితుల్లో మోదీ ప్రభుత్వం సిందూ జలాలను సమర్థవంతంగా వినియోగించుకునే దిశగా అడుగులు వేస్తోందిచినాబ్ నదిపై సబల్‌పూర్‌లో జలవిద్యుత్ కేంద్రం నిర్మాణం కోసం మోదీ ప్రభుత్వం టెండర్లు ఆహ్వానించింది. ఈ ప్రాజెక్ట్‌తో పాటు, సిందూ నదీ వ్యవస్థలో మొత్తం ఆరు జలవిద్యుత్ కేంద్రాల నిర్మాణానికి ప్రణాళిక రూపొందించబడింది. ఈ కేంద్రాలు సమిష్టిగా 5,000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసే సామర్థ్యం కలిగి ఉంటాయి. ఈ చర్య భారత్క్ శక్తి అవసరాలను తీర్చడమే కాక, పాకిస్తాన్‌పై జలవనరుల వినియోగంలో వ్యూహాత్మక ఆధిపత్యాన్ని స్థాపించే దిశగా ఒక ముందడుగు. ఈ ప్రాజెక్టుల నిర్మాణం ద్వారా భారత్‌కు కేటాయించిన 20 శాతం జలాలను పూర్తిగా వినియోగించుకోవడంతోపాటు, జమ్మూ కశ్మీర్, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో విద్యుత్ సరఫరాను మెరుగుపరచవచ్చు. అదే సమయంలో, ఈ ప్రాజెక్టులు పర్యావరణ అనుకూల శక్తి ఉత్పత్తికి దోహదపడతాయి, ఇది భారత్ యొక్క సుస్థిర అభివృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా ఉంటుంది.ప్రస్తుతం సిందూ జలాల ఒప్పందం హోల్డ్‌లో ఉన్న నేపథ్యంలో, మోదీ ప్రభుత్వం వేగవంతమైన చర్యలతో పాకిస్తాన్‌తో చర్చలు పునరుద్ధరించే ఈ వ్యూహం ద్వారా భారత్ తన హక్కులను సమర్థవంతంగా వినియోగించుకోవడమే కాక, పాకిస్తాన్‌తో భవిష్యత్ చర్చల్లో బలమైన స్థానాన్ని సంపాదించవచ్చు. అంతర్జాతీయ రాజకీయాల్లో ట్రంప్ నిర్ణయాలు, సుంకాలు, పార్లమెంటు చర్చలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్న వేళ, మోదీ మాత్రం సిందూ జలాలపై దృష్టి కేంద్రీకరించారు. ఈ నిర్ణయం దేశ శక్తి భద్రత, ఆర్థిక స్థిరత్వం, అంతర్జాతీయ సంబంధాల్లో భారత్ స్థానాన్ని మరింత బలోపేతం చేసే అవకాశం ఉంది.

# ఎల్ బీ నగర్ దగ్గర డబుల్ డెక్కర్ రోడ్డు

హైదరాబాద్, ఆగస్టు 5,హైదరాబాద్ -విజయవాడ జాతీయ రహదారిపై ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు ఎలివేటెడ్ కారిడార్‌ను తెలంగాణ ప్రభుత్వం చేపడుతోంది. ఎల్‌బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకూ 5.5 కిలోమీటర్ల మేర 8వరుసలతో డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మించాలని నిర్ణయించారు. ఇందుకు రూ.650 కోట్ల వరకు ఖర్చవుతుందని అంచనా...! ఈ రోడ్డు నిర్మాణం చేయాలని కేంద్రానికి విజ్ఞప్తి చేయనున్నామని రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. నాగ్‌పూర్‌లో నిర్మించిన డబుల్ డెక్కర్ కారిడార్ నమూనాలోనే ఇక్కడ కూడా నిర్మించాలని భావిస్తున్నారు. ఎల్‌బీనగర్ వద్ద ట్రాఫిక్ పరిస్థితిని ఆయన స్వయంగా క్షేత్రస్థాయిలో సమీక్షించారు. విజయవాడ- హైదరాబాద్ రోడ్డు మార్గంలో ఏ స్థాయిలో రద్దీ ఉంటుందో అందరికీ అనుభవమే. ఎల్బీనగర్ దగ్గర అవుటర్ వరకూ రోడ్డు విపరీతంగా రద్దీ ఉంటుంది. ఈ మధ్య కాలంలో ఆ రోడ్లను వెడల్పు చేసినప్పటికీ రద్దీ ఏమాత్రం తగ్గడం లేదు. జాతీయ రహదారిపై నుంచి వచ్చే వాహనాలకు లోకల్ ట్రాఫిక్ కలవడంతో చాలా ఎక్కువ రద్దీగా ఉంటోంది. అందుకే వాహనాలు నేరుగా ఎల్బీనగర్‌కు చేరుకునేలా..ఇటు నుంచి కకూడ అంతరాయం లేకుండా వెళ్లేలా పూర్తిగా ఎలివేటెడ్ కారిడార్‌ను నిర్మించాలని అనుకుంటున్నారు విస్తరణలో భాగంగా ప్రస్తుతం ఉన్న మెట్రో లైన్‌ను హయత్‌నగర్ వరకూ విస్తరించాలని ఇంతకు ముందే నిర్ణయించారు. ఇప్పుడు చేపట్టబోయే నిర్మాణం దానిని కూడా దృష్టిలో ఉంచుకుని చేయనున్నారు. ఇందులో కింద సర్వీసు రోడ్డు ఉంటుంది. మధ్యలో 8వరుసల ఫ్లైఓవర్.. దానిపైన మెట్రో మార్గం ఉంటుంది. ఇలా డబల్ డెక్కర్ రోడ్డును 5.5 కిలోమీటర్ల వరకూ నిర్మిస్తారు. ప్రస్తుతం విజయవాడ- హైదరాబాద్ జాతీయ రహదారి విస్తరణ జరుగుతోంది. నగరానికి వెలుపల కొన్ని చోట్ల రోడ్ల విస్తరణ చేపట్టారు. చౌటప్పల్ దగ్గర ఉన్న మల్కాపూర్ నుంచి ఎల్బీనగర్ వరకూ ఉన్న రోడ్డు ఇరుకుగా ఉండటంతో దానిని విస్తరించడానికి 541కోట్ల వ్యయంతో పనులు చేపట్టారు. రాఖీఖీ లోపల పెద్ద అంబర్‌పేట్ వరకూ రోడ్డు విస్తరణ పూర్తౌంది. ఆ తర్వాత కూడా రోడ్డు వెడల్పు బాగానే ఉన్నప్పటికీ నగరంలోని ట్రాఫిక్ హైవేపైకి వచ్చి ఇబ్బంది అవుతోంది. సిటీ మధ్యలో ఉండటంతో రోడ్డును డివైడర్‌తో క్లోజ్ చేయడం ఇబ్బంది అవుతోంది. చాలా చోట్ల పాసింగ్ కోసం రోడ్డును ఓపెన్ చేయాల్సి వస్తోంది. అందుకే పెద్ద అంబర్‌పేట్ నుంచి ఎల్బీనగర్ వరకూ ఎలాంటి అంతరాయం లేకుండా ఎలివేటెడ్ మార్గం వేయాలని అనుకుంటున్నారు. మెట్రో కోసం ఎలాగూ ఎలివేటెడ్ మార్గాన్ని వేయాలి కాబట్టి రెండింటికీ కలిసొచ్చేలా దీనిని ప్రతిపాదించారు. ఈ మార్గాన్ని ఏడాదిలోగా పూర్తి చేయాలన్న లక్ష్యంతో పనిచేస్తామని మంత్రి కోమటిరెడ్డి తెలిపారు. దీనిపై 6వతేదీన కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీని కలుస్తున్నామని చెప్పారు.విజయవాడ హైదరాబాద్ మధ్య పెరుగుతున్న రద్దీ దృష్ట్యా మరో గ్రీన్‌ఫీల్డ్ హైవేకు కేంద్రం ఓకే చెప్పింది. ఏపీ కొత్తరాజధాని అమరావతి నుంచి.. ఫ్యూచర్ సిటీ దగ్గర రాఖీఖీకు కలిసేలా దీనిని తెలంగాణ ప్రభుత్వం అడుగుతోంది. ఏపీ సీఎం చంద్రబాబు కూడా హైదరాబాద్- విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ హైవే కావాలని రెండు రోజుల కిందట విజయవాడ వచ్చిన గడ్కరీని కోరారు. ఆయన వెంటనే ఆమోదం తెలిపారు. యాక్సెస్ కంట్రోల్డ్.. గ్రీన్‌ఫీల్డ్ హైవేతో రెండు గంటల్లోనే హైదరాబాద్ నుంచి విజయవాడ వెళ్లిపోవచ్చని కోమటిరెడ్డి అంటున్నారు.

# హైదరాబాద్ వాసుల కష్టాలు తీరబోతున్నాయి

హైదరాబాద్, ఆగస్టు5, )విశ్వనగరం హైదరాబాద్‌లో అతిపెద్ద సమస్య ట్రాఫిక్.. డ్రెయినేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో నగర వాసులు నరకం అనుభవిస్తున్నారు. చిన్నపాటి వర్షం పడినా కిలోమీటర్లకొద్దీ ట్రాఫిక్ నిలిచిపోతోంది. గంటలకొద్దీ రోడ్లపైనే ఉండాల్సిన పరిస్థితి. ఈ సమస్య పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వాలు ఫ్లై ఓవర్లు నిర్మస్తున్నాయి. మెట్రో విస్తరణకు కూడా ప్రణాళిక సిద్ధం చేస్తోంది. కానీ సమస్యకు శాశ్వత పరిష్కారం కావడం లేదు. ఈ క్రమంలో తాజాగా కేబీఆర్ పార్కు చుట్టూ ఫ్లై ఓవర్లు, అండర్‌పాస్‌లు నిర్మాణం చేపట్టాలని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్‌ఎంసీ) సన్నాహాలు చేస్తోంది. అయితే, ఈ ప్రాజెక్టులు పార్కు ఈకో సెన్సిటివ్ జోన్ (ఈఎస్‌జెడ్)పై ప్రభావం చూపే అవకాశం, చెట్ల తొలగింపు అంశంపై జీవ వైవిధ్యాన్ని కాపాడేందుకు సరికొత్త డిజైన్లతో పనులు చేపట్టేందుకు జీహెచ్‌ఎంసీ సిద్ధమవుతోంది.కేబీఆర్ పార్కు చుట్టూ ఆరు కూడళ్ల వద్ద ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు పైవంతెనలు, అండర్ పాస్‌ల నిర్మాణం జరగనుంది. ఈ ప్రాజెక్ట్ కోసం 307 ఆస్తుల సేకరణ అవసరమని, ఈ ప్రక్రియను వేగవంతం చేస్తున్నట్లు జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ తెలిపారు. ఈ అభివృద్ధి పనులు నగరంలో రవాణా సౌలభ్యాన్ని మెరుగుపరచడమే లక్ష్యంగా ఉన్నప్పటికీ, పర్యావరణ ప్రభావంపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. గత ప్రభుత్వం రూపొందించిన వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి కార్యక్రమం(ఎస్‌ఆర్‌డీపీ) డిజైన్లు ఈఎస్‌జెడ్‌ను దెబ్బతీసే అవకాశం ఉండటంతో కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త డిజైన్లను రూపొందించింది.కొత్త డిజైన్ల ప్రకారం, పైవంతెనలు, అండర్‌పాస్‌ల నిర్మాణం కోసం 1,942 చెట్లను తొలగించాల్సి ఉంటుందని అధికారులు అంచనా వేశారు. ఈ చెట్లలో సగం వృక్షాలను వేరే ప్రాంతాల్లో తిరిగి నాటే ప్రణాళిక ఉన్నట్లు ముఖ్య ఇంజినీరు భాస్కర్‌రెడ్డి తెలిపారు. అయినప్పటికీ, ఈ పెద్ద ఎత్తున చెట్ల తొలగింపు కేబీఆర్ పార్కు యొక్క జీవవైవిధ్యంపై, స్థానిక వాతావరణంపై గణనీయమైన ప్రభావం చూపవచ్చనే ఆందోళనలు ఉన్నాయి. పార్కు చుట్టూ ఉన్న ఈఎస్‌జెడ్ హైదరాబాద్‌లో పర్యావరణ సమతులతకు కీలకమైన ప్రాంతంగా ఉంది. చెట్ల తొలగింపు, నిర్మాణ పనుల వల్ల గాలి కాలుష్యం, ఉష్ణోగ్రత పెరుగుదల వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉంది.కంటోన్‌మెంట్ నియోజకవర్గంలో ఏఓసీ (ఆర్మీ ఆర్డినెన్స్ కార్ప్స్) రోడ్లు తరచూ రక్షణ శాఖ మూసివేస్తోంది. ఈ సమస్యను పరిష్కరించేందుకు 6 కి.మీ. పొడవైన ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి టెండర్లు పిలిచారు. ఈ కారిడార్ పూర్తయితే, మల్కాజ్‌గిరి?సికింద్రాబాద్ మధ్య రాకపోకలు ఏఓసీ రోడ్లపై ఆధారపడకుండా సాగనున్నాయి. మొత్తంగా ఈ ప్రాజెక్టులు ట్రాఫిక్ సమస్యను చాలా వరకు పరిష్కరిస్తాయని అంచనా. అయితే నిర్మాణం పూర్తయ్యే వరకూ సమస్య మరింత ఇబ్బందిగా మారుతుంది.

# ఏడు నెలలు...148 మంది అధికారులు

### ప్రతి 3 రోజులలో ఇద్దరు ట్రాప్

### కొనసాగుతున్న ఏసీబీ దూకుడు

హైదరాబాద్, ఆగస్టు5, తెలంగాణ ఏసీబీ జనవరి నుంచి జూలై వరకు 148 కేసులు నమోదు చేసింది. 93 ట్రాప్ కేసులు, 9 ఆదాయానికి మించిన ఆస్తుల కేసులు, 15 క్రిమినల్ దుష్ప్రవర్తన కేసులు, 11 రెగ్యులర్ ఎంక్వైరీలు, 17 ఆకస్మిక తనిఖీలు ఉన్నట్లు వెల్లడించింది.గత కొద్ది నెలలుగా తెలంగాణ ఏసీబీ దూకుడుగా ముందుకెళ్తోంది. అవినీతి అధికారులను పక్కాగా పట్టేసుకునే పనిలో ఉంటోంది. గతేడాది కూడా భారీగానే కేసుల సంఖ్య నమోదైంది. ఈ ఏడాదిలోనూ ఎక్కువ సంఖ్యలోనే అధికారులు, సిబ్బంది చిక్కుతున్నారు. జనవరి నుంచి జూలై నెల వరకు నమోదైన కేసుల వివరాలను ఏసీబీ ఓ ప్రకటన ద్వారా వెల్లడించింది.తెలంగాణ అవినీతి నిరోధక శాఖ? (ఏసీబీ) జూలైలో 13 ట్రాప్ కేసులు నమోదు చేసింది. అంతేకాకుండా ఒక ఆదాయానికి మించిన ఆస్తుల కేసు, ఒక క్రిమినల్ దుష్ప్రవర్తన కేసు, ఒక సాధారణ విచారణ, ఆరు ఆకస్మిక తనిఖీలతో సహా మొత్తం 22 కేసులను నమోదు చేసింది.ఇద్దరు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు/ప్రైవేటు వ్యక్తులతో సహా 20 మంది ప్రభుత్వ ఉద్యోగులను ట్రాప్ చేసి అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఏసీబీ అధికారి ఒకరు తెలిపారు. వివిధ శాఖల ట్రాప్ కేసుల్లో రూ.5.75 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. అక్రమాస్తుల కేసులో రూ.11.5 కోట్ల విలువైన ఆస్తులు బయటపడ్డాయి. ఆర్టీఏ చెక్ పోస్టులు, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో నిర్వహించిన ఆకస్మిక తనిఖీల్లో లెక్కల్లో చూపని రూ.1.49 లక్షలు పట్టుబడ్డాయి.2025 జనవరి నుంచి జూలై మధ్య కాలంలో ఏసీబీ 148 కేసులను నమోదు చేసింది. 93 ట్రాప్ కేసులు, 9 ఆదాయానికి మించిన ఆస్తుల కేసులు, 15 క్రిమినల్ దుష్ప్రవర్తన కేసులు, 11 రెగ్యులర్ ఎంక్వైరీలు, 17 ఆకస్మిక తనిఖీలు మరియు 3 వివేకవంతమైన విచారణలు ఉన్నాయి. 10 మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు / ప్రైవేట్ వ్యక్తులతో సహా 145 మంది ప్రభుత్వ ఉద్యోగుల ట్రాప్ కేసులలో 30 లక్షల రూపాయలను స్వాధీనం చేసుకున్నారు.2025 జూలైలో?. 21 కేసులను ఖరారు చేసి తుది నివేదికలను ఏసీబీ ప్రభుత్వానికి పంపింది. జనవరి 2025 నుంచి జూలై 2025 మధ్య కాలంలో నమోదైన కేసులను కూడా ఖరారు చేసి తుది నివేదికలను ప్రభుత్వానికి అందజేసింది.ఏసీబీ డైరెక్టర్ జనరల్? ఈ నెల 23న అర్థ వార్షిక క్రైమ్ రివ్యూ మీటింగ్ నిర్వహించారు. దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న కేసులను సమీక్షించి దర్యాప్తు వేగవంతం చేసి ప్రధాన కార్యాలయానికి నివేదికలు సమర్పించాలని దర్యాప్తు అధికారులను ఆదేశించారు. అధికారుల పనితీరును కూడా అభినందించారు.ఇక 2024 ఏడాదిలో వివిధ ప్రభుత్వ శాఖల్లో లంచాలకు మరిగిన సుమారు 170 మంది అధికారులను అరెస్టు చేసింది. ముఖ్యంగా రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖల్లో ఎక్కువమంది అధికారులు అవినీతికి పాల్పడ్డారు. ఏసీబీ అరెస్టు చేసిన వారిలో ఈ శాఖ అధికారులే ఎక్కువగా ఉన్నారు. అయితే ఈ ఏడాది నమోదయ్యే కేసుల సంఖ్య ఎక్కువగానే ఉండే అవకాశం కనిపిస్తోంది..!

# దెయ్యాల జాబితాలో కేటీఆర్ మిస్

హైదరాబాద్ , ఆగస్టు5, కేసీఆర్ దేవుడు.. ఆయన చుట్టూ దయ్యాలు వచ్చి చేరాయని" అని కవిత వేసిన బాంబు ప్రభావం ఇప్పటికీ ఇంకా తగ్గలేదు. ఆయన చుట్టూ ఉన్న వారెవరూ, వారిలో దయ్యాలు ఎవరు అని తేలుకునేందుకు మీడియా ఇప్పటికీ ఆపసోపాలు పడుతోంది. ఆ దయ్యాలెవరై ఉంటారనే విషయమై మీడియాలోని కాదు అన్ని పార్టీలలో ప్రముఖంగా చర్చకు వస్తూనే ఉంది. కొన్ని చానల్స్ కేసీఆర్ కు దగ్గరగా వ్యవహరించేవారిలో కేటీఆర్ ఒకరు కనుక ఆయన అయుండవచ్చని కథనాలు వచ్చాయి. అలాగే హరీష్ రావు, సంతోష్ కుమార్, జీవన్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి ఇలా చాలామంది నాయకుల పేర్లు సోషల్ మీడియాలో చక్కర్లు కూడా కొడుతున్నాయి. అయితే ఆ జాబితాలో కేటీఆర్ ఉండవచ్చని భావిస్తూ, వీరి మధ్య అంతర్యుద్ధం, ఆధిపత్య పోరు జరుగుతోందని కూడా ఎవరికివారే వ్యాఖ్యలు చేయడం, అవి చిలువలు పలువలుగా మీడియా కథనాలు కూడా రాసింది. కానీ ఇప్పటికీ ఆ దయ్యాలు ఎవరో కవిత బహిర్గతం చేయడం లేదు. పార్టీ పెద్ద మనుషులు ఇంటర్వ్యూలో యాంకర్ ఏదో విధంగా ఆ దయ్యాలు ఎవరై ఉంటారని తెలుసుకునేందుకు విశ్వ ప్రయత్నం చేసినా ఆమె జవాబు చెప్పకుండా దాటవేశారు. తాను తన తండ్రి కేసీఆర్ కు రాసిన లేఖను మీడియాకు బహిర్గతం చేసిన వారెవరో పార్టీ నాయకులే గుర్తించాలని, వారిపై చర్యలు తీసుకునే వరకు బిఆర్ఎస్ కు దూరంగా ఉంటానని తేల్చి చెప్పారు. కేసీఆర్ చుట్టూ ఉన్న దయ్యాలు ఎవరో కవిత తేల్చాలని చాలా మంది కోరుకుంటున్నారు.

# గులాబీకి కష్టకాలమేనా

హైదరాబాద్, ఆగస్టు 5, తెలంగాణలో బీఆర్ఎస్‌కు గడ్డు కాలం నడుస్తుంది. ఒకవైపు ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ దూకుడు కొనసాగుతుండగానే, కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్ రూపంలో బీఆర్ఎస్‌పై మరో పిడుగు పడింది. నేడో, రేపో స్థానిక ఎన్నికలంటూ హీట్ కొనసాగుతున్న వేళ.. వరుసగా బీఆర్ఎస్‌ను ఇబ్బంది పెట్టే అంశాలతో పార్టీ ఉక్కిరిబిక్కిరి అవుతుంది. ముప్పేట దాడి కారణంగా.. తెలంగాణలో బర్నింగ్ టాపిక్ అయినటువంటి బీసీ రిజర్వేషన్ అంశంపై ఫోకస్ చేయలేకపోతుంది బీఆర్ఎస్.నిన్న మొన్నటి వరకు ఈ కార్ రేసింగ్, ఫోన్ ట్యాపింగ్, గొర్రెల పంపిణీ కేసులంటూ ఎటాకింగ్‌కు దిగిన కాంగ్రెస్.. తాజాగా కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్‌ను ప్రజల ముందుంచింది. కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్‌లో బీఆర్ఎస్ పెద్ద తలకాయలను టార్గెట్ చేశారు. మాజీ సీఎం కేసీఆర్, హరీష్‌రావు పేర్లు ప్రస్తావించింది కమిషన్. దీంతో.. రివర్స్ ఎటాక్‌కు దిగింది బీఆర్ఎస్. అది కమిషన్ రిపోర్ట్ కాదు.. కాంగ్రెస్ రిపోర్ట్ అని స్వయంగా కేసీఆరే విమర్శించారు. అంతేకాదు.. కమిషన్ రిపోర్ట్ పేరుతో జరిగే డ్యామేజీని కంట్రోల్ చేసేందుకు నాయకుల్ని రంగంలోకి దింపారు. ఇందులో భాగంగానే ఇవాళ హరీష్‌రావు ప్రజెంటేషన్ ఇవ్వబోతున్నారు. కమిషన్ పూర్తి రిపోర్ట్ బయటపెట్టకుండా.. కేసీఆర్ మీద నిందలు మోపడమే ప్రభుత్వం పనిగా పెట్టుకుందని విమర్శిస్తున్నారు.మరోవైపు.. కాంగ్రెస్ ఎటాక్‌తో ఇబ్బందుల్లో ఉన్న బీఆర్ఎస్‌ను బీజేపీ కూడా దెబ్బ కొడుతుంది.

# కాళేశ్వరం కమిషన్ తో కుదుపు

కరీంగనర్ , ఆగస్టు5, కాళేశ్వరం కమిషన్ నివేదిక బీఆర్ఎస్ పార్టీలో కుదుపు మొదలైందా? ఆ పార్టీ నేతలు ఆలోచనలో పడ్డారా? బీఆర్ఎస్‌లో పొలిటికల్ కెరీర్ ఉండదని కొందరు నేతలు డిసైడ్ అయ్యారా? దాదాపు డజను మంది మాజీ ఎమ్మెల్యేలు పార్టీ మారేందుకు సిద్ధమయ్యారా? వీరితోపాటు మరో ఐదుగురు ఎమ్మెల్యేలు ఉన్నారా? జరుగుతున్న పరిణామాలతో బీఆర్ఎస్ కీలక నేతలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారా? అవుననే సంకేతాలు ఆ పార్టీ వర్గాల నుంచి బలంగా వినిపిస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టులో భారీ అవకతవకలు జరిగినట్టు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తేల్చి చెప్పింది. దీనిపై సోమవారం సాయంత్రం సీఎం రేవంత్ మొదలు కీలక మంత్రులంతా మీడియా ముందుకు వచ్చి చెప్పాల్సింది చెప్పారు. దీనిపై అసెంబ్లీలో చర్చిస్తామని, ఆ తర్వాత ఏం చెయ్యాలి అనేదానిపై నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు సీఎం రేవంత్‌రెడ్డి. కాళేశ్వరం కమిషన్ రిపోర్టుపై రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏ విధంగా అడుగులు వేయబోతోంది? అధికార పార్టీ తీసుకోబోయే నిర్ణయాలు బీఆర్ఎస్ పార్టీ భవిష్యత్తు ఏంటన్నది ఆధారపడి ఉంటుందా? కమిషన్ నివేదికను కారు పార్టీ నేతలు తప్పుబట్టే ప్రయత్నం చేస్తున్నారు. దీనిపై సిట్ ఏర్పాటు చేస్తే ప్రభుత్వానికి అనుకూలంగా దర్యాప్తు చేస్తుందని ఆ పార్టీ నేతలు రీసౌండ్ చేస్తారని భావిస్తోంది. అదే సీబీఐకి ఇస్తే ఏ విధంగా ఉంటుందనే ఆలోచన చేస్తోందట అధికార పార్టీ. ఇప్పుడు అధికార పార్టీ ఏ విధంగా అడుగులు వేస్తుందనేది అసలు ప్రశ్న. కమిషన్ రిపోర్టు బయటకు రాగానే పార్టీ నేతలతో కేసీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. నివేదికపై దాదాపు ఆరుగంటలకు పైగానే చర్చించారు. సోమవారం నాడు జరిగిన.. జరుగుతున్న పరిణామాలను గమనించిన కేసీఆర్, నేతలను అలర్ట్ చేశారు. దర్యాప్తు పేరుతో ఎప్పుడైనా, ఎవరినైనా అరెస్టు చేసే ఛాన్స్ ఉందని చెప్పకనే చెప్పారు. ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలని నేతలను హెచ్చరించారు. ఆనాటి మంత్రులతోపాటు తనను విచారణకు పిలిచి అరెస్టు చేస్తారని ముందుగానే సంకేతాలు ఇచ్చారు పెద్దాయన. జరుగుతున్న పరిణామాలను గమనిస్తున్న బీఆర్ఎస్ నేతలు ఆలోచనలోపడ్డారు. ఈ గండం నుంచి గట్టెక్కాలంటే బీజేపీ సాయం లేకుంటే కష్టమని అంటున్నారు. పార్టీని విలీనం చేయాలని బీజేపీ డిమాండ్ చేస్తే పరిస్థితి ఉందని అనుకుంటున్నారు. అలా చేసే బదులు మనకు జారుకుంటే బెటరని దాదాపు డజను మాజీ ఎమ్మెల్యేలు ఓ అంచనాకు వచ్చినట్టు తెలుస్తోంది. వీరు కాకుండా మరో ఐదుగురు ఎమ్మెల్యేలు పార్టీ మారే పనిలో ఉన్నట్లు ఫీలర్లు వస్తున్నాయి. పార్టీ మారే విషయంలో జాతీయ పార్టీల నుంచి స్పష్టమైన హామీ వచ్చిన తర్వాత జాయిన్ కావాలని ఆలోచన చేస్తున్నారట. ఏ నీళ్ల కోసం కొట్లాడి తెలంగాణను సాధించామని బీఆర్ఎస్ నేతలు పదేపదే రాజకీయ స్పీచ్‌లు ఇస్తున్నారు. అదే నీటి ప్రాజెక్టు కారు పార్టీని నిట్ట నిలువునా ముంచేసిందనే చెప్పవచ్చు

కాకా రేపుతున్న రాజీనామాలు

బీఆర్ఎస్ పార్టీకి మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు బిగ్ షాక్ ఇచ్చారు. పార్టీకి రాజీనామా చేశారు. రాజీనామా లేఖను పార్టీ చీఫ్ కేసీఆర్‌కు పంపించారు. ఈ లేఖలో ఆయన కీలక విషయాలను ప్రస్తావించారు. రాజీనామా నిర్ణయం అంత ఈజీగా తీసుకున్నది కాదని.. ఎంతో ఆలోచించి, ఎన్నో విషయాలను పరిగణలోకి తీసుకున్న తర్వాత బాధతో పార్టీ నుంచి తప్పుకుంటున్నట్లు తెలిపారు. గత రెండు దశాబ్దాలుగా కేసీఆర్ నాయకత్వంలో పనిచేయడం ఎంతో గర్వంగా ఉందన్నారు. ఈ సమయంలో ఎన్నో విషయాలు నేర్చుకున్నట్లు తెలిపారు. కేసీఆర్ వల్లే తాను ఈ స్థాయిలో ఉన్నట్లు తెలిపిన గువ్వల.. కష్ట సమయంలో పార్టీని వీడడం బాధగా ఉందన్నారు. అయినా భవిష్యత్తు కోసం తప్పడం లేదని లేఖలో తెలిపారు.కాగా గువ్వల బీజేపీలో చేరనున్నట్లు తెలుస్తోంది. గువ్వలతో పాటు మరో ఇద్దరు మాజీ ఎమ్మెల్యేలు సైతం ఈ నెల 10న కమలం కండువా కప్పుకోనున్నట్లు సమాచారం. కాగా 2009లో నాగర్ కర్నూల్ లోక్‌సభ స్థానం నుంచి ఎంపీగా పోటీ చేసిన గువ్వల మంద జగన్నాథం చేతిలో ఓడిపోయారు. ఆ తర్వాత 2014లో అచ్చంపేట నుంచి పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి వంశీకృష్ణపై భారీ మెజార్టీతో గెలిచారు. 2018లోనూ మరోసారి విజయకేతనం ఎగురవేశారు. 2022లో నాగర్ కర్నూల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు. ఇక 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో చిక్కుడు వంశీకృష్ణ చేతిలో ఓడిపోయారు. ఈ క్రమంలో బీజేపీలో చేరాలని నిర్ణయించుకుని పార్టీకి రాజీనామా చేసినట్లు తెలుస్తోంది.కాగా ఇప్పటికే పలువురు ఎమ్మెల్యేలు బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ సుప్రీం కోర్టును ఆశ్రయించగా.. ప్రస్తుతం బంతి స్పీకర్ కోర్టులో ఉంది. మూడు నెలల్లోగా స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సుప్రీం చెప్పింది. అంతేకాకుండా పలువురు కీలక నేతలు సైతం ఇతర పార్టీల్లోకి వెళ్లారు. ఇప్పుడు గువ్వల బాలరాజు సైతం ఆ లిస్ట్‌లో చేరారు. అయితే ఎవరు పోయిన పార్టీకి వచ్చిన నష్టం ఏమిలేదని గతంలో కేటీఆర్ వ్యాఖ్యానించారు. తాజాగా గువ్వల రాజీనామాపై ఎలా స్పందిస్తారో చూడాలి.

# లొంకకేసారం మహిళామణుల ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానం

కమాన్ పూర్ ఆగస్టు5, గత 10 సంవత్సరాలుగా రహదారులు బాగాలేక ఎన్నో కష్టాలు పడుతున్న మాకు కల్వచర్ల గ్రామంలోని ప్రధాన రహదారినీ ఇటీవల గ్రామానికి విచ్చేసిన రాష్ట్ర మంత్రివర్యులు దుదిళ్ళ శ్రీధర్ బాబు గతంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యను పరిష్కరించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ లొంకకేసారం గ్రామానికి చెందిన రోడ్డ వరలక్ష్మి ఆధ్వర్యంలో గ్రామ మహిళామణుల కలిసి దాదాపు జడ్పీటీసీ గంటవెంకటరమణ రెడ్డికి ఆత్మీయ సన్మానం చేయడం జరిగింది. అనంతరం వరలక్ష్మి మాట్లాడుతూ గ్రామంలోని ప్రధాన సమస్యను పరిష్కరించి, రోడ్డు నిర్మాణ పనులను దాదాపు 80రోజులు ప్రతి క్షణం పర్యవేక్షిస్తూ రోడ్ నిర్మాణం పూర్తిచేయడంలో కీలక పాత్ర పోషించిన మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి కి, రోడ్డు నిర్మాణాన్ని త్వరగా పూర్తిచేసిన పిడిఆర్ కన్స్ట్రక్షన్స్ వారికి గ్రామ ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలుపుతూ గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసి మోడల్ విలేజ్ గా తయారు చేయాలని కోరారు. అనంతరం మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ రోడ్డు గ్రామ ప్రజలందరి సహకారంతోనే పూర్తయిందని , లొంక కేసారం కి గ్రామం రోడ్డు కూడా త్వరలోనే ప్రారంభం అవుతుందని తెలిపారు అలాగే భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు మంత్రి శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ సోషల్ మీడియా ఇంచార్జ్ మేకల మారుతి యాదవ్,లొంకకేసారం కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు వీరగోని శ్రీనివాస్ గౌడ్,ఉమ్మడి కల్వచర్ల మాజీ అధ్యక్షులు రవీందర్ గౌడ్, రోడ్డ సంపత్ సీనియర్ నాయకులు బూడిద రాజేందర్, ఆసం రాజు, కన్నూరి శ్రీనివాస్, కన్నూరి సంపత్, యాదగిరి కుమార్,వేముల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# చెరువుల బాధ్యత గ్రామస్థులకే

**ఎమ్మెల్యే కోమటిరెడ్డి**

నల్లగొండ ఆగస్టు5,ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మంగళవారం ఉదయం మార్నింగ్ వాక్ లో భాగంగా చెరువులను పరిశీలించారు. గత ప్రభుత్వం మిషన్ కాకతీయ అని చెప్పి వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసింది. కాంట్రాక్టర్లు తూతూ మంత్రంగా పనిచేసే వేల కోట్ల రూపాయలు దోచుకున్నారు. గ్రౌండ్ లెవెల్ లో మిషన్ కాకతీయ పనులు సక్సెస్ కాలేదు. చెరువుల పునర్నిర్మాణంలో అందరూ భాగస్వామ్యం కావాలని అన్నారు. చెరువులను అభివృద్ధి చేసుకునే బాధ్యత గ్రామస్తులకు అప్పగిస్తాం. కబ్జాకు గురైన చెరువులను సర్వే చేసి హద్దులను ఫిక్స్ చేయాలని ఆర్డీవోకు ఆదేశం ఇచ్చామని అన్నారు.

# ఢిల్లీకి బయలుదేరిన మంత్రులు, ఎమ్మెల్యేలు

హైదరాబాద్ ఆగస్టు5, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు బిల్లును ఆమోదించుకోవడానికి తెలంగాణ కాంగ్రెస్ ఢిల్లీలో చేపట్టిన మూడు రోజుల కార్యాచరణలో భాగంగా మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, పలువురు ఎమ్మెల్యేలు, బీసీ సంఘాల నేతలు శంషాబాద్ విమానాశ్రయం నుండి ఢిల్లీ బయలుదేరారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ దేశంలోనే తెలంగాణ రోల్ మోడల్ గా రాహుల్ గాంధీ గారి వాగ్దానం మేరకు తెలంగాణ వ్యాప్తంగా ఇంటింటి సర్వే జరిపి ఎస్సీ ఎస్టీ బీసీల లెక్కలు తీసి సబ్ కమిటీ, కేబినెట్,శాసన సభ ఆమోదం తెలిపి గవర్నర్ ద్వారా రాష్ట్రపతి గారికి బిల్లును పంపించడం జరిగిందని అన్నారు.శాసన సభ మద్దతు ఇచ్చిన భారతీయ జనతా పార్టీ ఢిల్లీకి వెళ్లిన తర్వాత ముస్లింల పేరు మీద బీసీ రిజర్వేషన్ల బిల్లుకు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు.. తెలంగాణలో ఉన్న ప్రతి రాజకీయ పార్టీ నాయకులు బలహీన వర్గాలకు రిజర్వేషన్లు ఇవ్వాలని ఆకాంక్షతో సామాజిక న్యాయం కోరుకునే ప్రతి వ్యక్తి ఈ మూడు రోజుల పాటు ఢిల్లీ వచ్చి కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తేవాల్సిందే. తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా అందరికి విజ్ఞప్తి చేస్తున్న . కాంగ్రెస్ శ్రేణులు అంతా ముఖ్యమంత్రి ,పిసిసి అధ్యక్షుడు ఆలోచన మేరకు ఎఐసిసి ఆదేశాల మేరకు ఢిల్లీలో జరుగుతున్న 5, 6, 7వ తేదీల్లో జరిగే కార్యక్రమాల్లో ఎటువంటి ఆలోచనల లేకుండా కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చే కార్యక్రమంలో పాల్గొనాలని అన్నారు.

# నల్గొండ, ఖమ్మం జిల్లాలకు మహర్దశ

నల్గొండ, ఆగస్టు 5, ఏ పట్టణానికి అయినా.. ఔటర్ రింగ్ రోడ్డు వస్తుందంటే ఈ ప్రాంతవాసులకు ఎంతో సంతోషం కలుగుతుంది. ఆ ప్రాంత ప్రజలతో పాటు.. చుట్టు పక్కల గ్రామాలకు కూడా ఆ రింగ్ రోడ్డు వల్ల ఎన్నో ఉపయోగాలు ఉంటాయి. రింగ్ రోడ్డును ఆనుకొని ఉన్న భూముల ధరలకు రెక్కలు వస్తాయి. అంతే కాకుండా.. రహదారుల సౌకర్యం పెరిగి, వాణిజ్య కార్యకలాపాలు విస్తరిస్తాయి. ఇప్పటికే తెలంగాణలో హైదరాబాద్ చుట్టూ నెహ్రూ ఔటర్ రింగ్ రోడ్డు ఏర్పాటు చేసిన విషయం అందరికీ తెలిసిందే.. తాజాగా సూర్యాపేట చుట్టూ ఔటర్ రింగ్ రోడ్డు ఏర్పాటు చేసే విధంగా అధికారులు ప్లాన్ సిద్ధం చేశారు.సూర్యాపేట పట్టణ అభివృద్ధికి సరికొత్త అడుగులు పడుతున్నాయి. 2045 వరకు పట్టణ భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని.. అధికారులు ఒక సమగ్రమైన మాస్టర్ ప్లాన్‌ను రూపొందించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు అందజేశారు. ఇది సూర్యాపేట రూపురేఖలను సమూలంగా మార్చనుంది. గతంలో 1982 నాటి జనాభా ఆధారంగా రూపొందించిన పాత మాస్టర్ ప్లానే నేటికీ అమలవుతుండటంతో.. స్థానికులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా బఫర్, గ్రీన్ జోన్‌లలో ఇళ్ల నిర్మాణాలకు అనుమతులు లభించక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ కొత్త ప్రణాళికతో పట్టణ జనాభా పెరుగుదలకు అనుగుణంగా ఆదాయ వనరులు కూడా పెరుగుతాయని ఆశిస్తున్నారు.మున్సిపల్ ప్లానింగ్ విభాగం రూపొందించిన ఈ మాస్టర్ ప్లాన్‌ను ప్రభుత్వం త్వరలోనే పరిశీలించి గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశం ఉంది. రాబోయే 20 సంవత్సరాల కాలాన్ని దృష్టిలో ఉంచుకొని.. ఈ నూతన మాస్టర్ ప్లాన్‌ను రూపొందించారు. గతంలో సూర్యాపేట పట్టణం 24 చదరపు మైళ్ల మేర విస్తరించి ఉండగా.. కొత్త ప్రణాళిక ప్రకారం ఇది 93.48 చదరపు మైళ్లకు విస్తరించనుంది. దాదాపు 950 కిలోమీటర్ల రోడ్లతో పట్టణం అభివృద్ధి చెందుతుంది. 2018లో మున్సిపాలిటీలో కలిసిన దురాజ్‌పల్లి, కుడకుడ, కుసుమవారిగూడెం, కుప్పిరెడ్డిగూడెం, రాయినిగూడెం వంటి ప్రాంతాలు కూడా ఈ కొత్త మాస్టర్ ప్లాన్ పరిధిలోకి వస్తాయి.ప్రస్తుతం పెరిగిన జనాభాతో పాటు.. రాబోయే 20 ఏళ్లలో పెరిగే అదనపు జనాభాను.. అలాగే ఆదాయ వనరులను దృష్టిలో పెట్టుకొని ఈ ప్రణాళికను రూపొందించారు. రోడ్లు, పార్కులు, వీధి దీపాలు, రవాణా వ్యవస్థ, డంపింగ్ యార్డులు, తాగునీటి వసతులు, ప్రజల మరుగుదొడ్లు, విద్య, వాణిజ్య సంస్థలు, కూడళ్లు, ఐటీ కేంద్రాలు, వైద్య కళాశాల, పర్యాటకం, పచ్చని ప్రాంతాలు వంటి మౌలిక వసతులను కల్పించేందుకు ఈ మాస్టర్ ప్లాన్ తయారు చేశారు.సూర్యాపేటకు ఒక ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) నిర్మించడానికి అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదించారు. ఖమ్మం బైపాస్ రోడ్డు నుంచి బుర్కపేట తండా, కొత్త కలెక్టరేట్, దురాజ్‌పల్లి, కుసుమవారిగూడెం చుట్టూ రింగ్ రోడ్డు నిర్మించేలా ప్రణాళిక రూపొందించారు. మూసాయిదాకు ఆమోదం లభించాక.. ప్రజల సలహాలు, సూచనలు స్వీకరించి తుది రూపు ఇవ్వనున్నారు. ఈ ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణంతో సూర్యాపేట చుట్టుపక్కల ప్రాంతాలకు అభివృద్ధి వేగం పుంజుకుంటుంది. రహదారుల సౌకర్యం పెరిగి, వాణిజ్య కార్యకలాపాలు విస్తరిస్తాయి. దీంతో ఆ ప్రాంతాల్లోని భూముల ధరలకు రెక్కలు వచ్చి.. స్థానికులకు ఆర్థికంగా మేలు జరగనుంది.ప్రస్తుతం సూర్యాపేట పట్టణంలోని కొత్త వ్యవసాయ మార్కెట్ రోడ్డు, శాంతినగర్, శబరినగర్, కొత్త బస్టాండ్ ఎదురు భాగం వంటి ప్రాంతాలు పారిశ్రామిక జోన్‌లో ఉన్నాయి. వీటితో పాటు సద్దుల చెరువు పక్కన ఉన్న కాలనీలు బఫర్ జోన్‌లో ఉండటంతో.. ఇక్కడ నిర్మాణాలకు మున్సిపాలిటీ అనుమతులు ఇచ్చేది కాదు. దీంతో చాలామంది అనుమతులు లేకుండానే ఇళ్లను నిర్మించుకుంటున్నారు. దీనివల్ల మున్సిపాలిటీ ఏటా దాదాపు రూ. 100 కోట్లకు పైగా ఆదాయాన్ని కోల్పోతోంది.అయితే.. నూతన మాస్టర్ ప్లాన్ ప్రకారం.. ఈ ప్రాంతాలన్నీ నివాసిత జోన్లుగా మారనున్నాయి. ఎస్పీ ఆఫీస్ సమీపంలో ప్రజల అవసరాల కోసం కొత్త ప్రతిపాదనలు చేశారు. దీనివల్ల ఈ ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణాలకు అనుమతులు సులభంగా లభించడంతో పాటు, మున్సిపాలిటీకి ఆదాయం గణనీయంగా పెరుగుతుంది. మొత్తంగా.. ఈ కొత్త మాస్టర్ ప్లాన్ సూర్యాపేటను ఒక ఆధునిక, సుందరమైన పట్టణంగా తీర్చిదిద్ది.. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుంది.ఇదిలా ఉండగా.. ఇటీవల సూర్యాపేట మీదుగా రెండు రైల్వే లైన్లకు ఆమోదం తెలిపింది రైల్వే శాఖ. ఒకటి శంషాబాద్ నుంచి విశాఖపట్నం వరకు ఉండగా.. ఇది సూర్యాపేట మీదుగా వెళ్లనుంది. మరొకటి.. డోర్నకల్ నుంచి గద్వాల రైల్వే లైన్ నిర్మాణానికి కూడా అనుమతి లభించింది. వీటి నిర్మాణాలు కూడా పూర్తయితే.. సూర్యాపేట జిల్లా సమగ్రంగా అభివృద్ధి దిశలో దూసుకుపోనుంది.

# తెలంగాణ చరిత్రలో ఎప్పటికీ గుర్తిండిపోయే వ్యక్తి జయశంకర్ సార్




( పెండ్యాల రామ్ కుమార్,మంథని )

**-తెలంగాణ ఉద్యమంలో జయశంకర్ పాత్ర మరువలేనిది**

**-నేడు తెలంగాణా జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి**

తెలంగాణ సిద్ధాంతకర్తగా, ఉద్యమ స్ఫూర్తి ప్రధాతగా తెలంగాణ ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన వ్యక్తి ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్.. తెలంగాణ సిద్ధాంతకర్తగా, ఉద్యమ స్ఫూర్తి ప్రధాతగా తెలంగాణ ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ చేసిన నిరంతర కృషిని, ఆయన ధృడ సంకల్పాన్ని తెలంగాణ రాష్ట్రం ఎప్పటికీ మరచిపోదు.తెలంగాణ ఉద్యమంలో జయశంకర్ పాత్ర మరువలేనిది. తెలంగాణ చరిత్రలో ఎప్పటికీ గుర్తిండిపోయే వ్యక్తి జయశంకర్ సార్ తెలంగాణ సిద్ధాంతకర్త, తెలంగాణ జాతిపిత మన ప్రొఫెసర్ స్వర్గీయ కొత్తపల్లి జయశంకర్ 1934, ఆగస్టు 6 న వరంగల్ జిల్లా, ఆత్మకూరు మండలం అక్కంపేటలో జయశంకర్ విశ్వబ్రాహ్మణ కులం లో జన్మించారు. తల్లి మహాలక్ష్మి, తండ్రి లక్ష్మీకాంత్‌రావు. ఆయనకు ముగ్గురు అన్నదమ్ములు, ముగ్గురు అక్కచెల్లెళ్లు ఉన్నారు. జయశంకర్ తల్లిదండ్రులకు రెండో సంతానం. సొంత కుటుంబాన్ని నిర్మించుకోకుండా తెలంగాణ ఉద్యమానికే తన జీవితాన్ని అంకితం చేసి ఆజన్మ బ్రహ్మచారిగా మిగిలిపోయాడు.. తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీషు భాషల్లో మంచి ప్రావీణ్యం ఉన్న జయశంకర్ తెలంగాణ ఉద్యమానికే తన జీవితాన్ని అంకితం చేసి ఆజన్మ బ్రహ్మచారిగా జీవించారు. ఆర్థికశాస్త్రంలో పీహెచ్‌డి పట్టా పొంది, ప్రిన్సిపాల్‌గా, రిజిస్ట్రార్‌గా పనిచేసి కాకతీయ విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ వరకు ఉన్నత పదవులు పొందారు. 1969 తెలంగాణ ఉద్యమంలోనూ, అంతకు ముందు నాన్ ముల్కీ ఉద్యమంలో, సాంబార్- ఇడ్లీ గోబ్యాక్ ఉద్యమంలో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ ఏర్పాటులో కె.చంద్రశేఖరరావుకు సలహాదారుగా, మార్గదర్శిగా వెన్నంటి నిలిచారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై పలు పుస్తకాలు రచించారు.అధ్యాపకుడిగా ఆయన ఎంతో మందికి మార్గనిర్దేశం చేశారు. వృత్తిపట్ల నిబద్ధతను, తెలంగాణ ఉద్యమం పట్ల చిత్తశుద్ధిని వారిలో నూరిపోశారు. ఎమ్జన్సీ కాలంలో ఆయన సీకేఎం కళాశాలకు ప్రిన్సిపల్‌గా పనిచేశారు. సీకేఎం కళాశాల అంటేనే జిల్లాలో విప్లవ విద్యార్థి ఉద్యమానికి కేంద్రంగా అప్పట్లో పేరుండేంది. విప్లవకవి వరవరరావు లాంటి వాళ్లు ఆ కాలేజీలో అధ్యాపకులుగా వ్యవహరించారు. ఎమ్జన్సీ గడ్డరోజుల్లో ఆయన కళాశాలను నడిపి ఎంతో మంది విద్యార్థుల్ని, అధ్యాపకుల్ని ఆయన నిర్బంధం నుంచి కాపాడారు. ఆయన అధ్యాపకుడిగా హన్మకొండలోని మల్టీపర్పస్ స్కూల్లో మొదట తెలుగు బోధించారు. ఒక అధ్యాపకున్ని విద్యార్థులు గుర్తుపెట్టుకోవడం సర్వసాధారణమే కానీ ఒక అధ్యాపకుడే తన విద్యార్థుల్ని గుర్తుపెట్టుకొని పేరుపెట్టి పిలవడం ఒక్క జయశంకర్ కే సాధ్యం అంటూ ఆయనకు తనకు 35 ఏళ్ల అనుబంధం ఉందని, ప్రముఖ సాహితివేత్త రామశాస్త్రి కన్నీళ్లపర్యంతమయ్యారు. జయశంకర్ విద్యార్థుల్లో అనేక మంది దేశవిదేశాల్లో ప్రస్తుతం ప్రముఖ స్థానంలో ఉన్నారు. వీరిలో కేయూ మాజీ ప్రొఫెసర్ ఎన్. లింగమూర్తి, ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ, ప్రొఫెసర్ కే. సీతారామావు తదితరులు అనేక మందికి ఆదర్శ గురువు జయశంకర్. తెలంగాణా ఉద్యమంలో 1969 తెలంగాణా ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నాడు. 1952 లో జయశంకర్ నాన్ ముల్కీ ఉద్యమంలో, సాంబార్, ఇడ్లీ గోబ్యాక్ ఉద్యమంలో పాల్గొన్నాడు. తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల విలీనాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థి నాయకుడిగా ఆయన 1954 లో ఫజల్ అలీ కమిషన్‌కు నివేదిక ఇచ్చాడు. కె.సి.ఆర్‌కు సలహాదారుగా, మార్గదర్శిగా తోడ్పాటు అందించాడు. తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై ఆయన పుస్తకాలు రాశాడు. తెలంగాణలోనే కాకుండా, దేశంలోని ఇతర ప్రాంతాల్లో, విదేశాల్లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకత గురించి ప్రసంగాలు చేశాడు. జయశంకర్ తన ఆస్తిని, జీవితాన్ని తెలంగాణ కోసం అంకితం చేశాడు. అబ్ తొ ఏక్ హీ ఖ్వాయిష్ హై, వొ తెలంగాణ దేఖ్‌నా ఔర్ మర్‌జానా' (ఇప్పుడైతే నాకు ఒకే కోరిక మిగిలింది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కళ్ళారా చూడాలి, తర్వాత మరణించాలి) అని అనేవాడు.విదేశాల్లో తెలంగాణ ఉద్యమాన్ని నడిపిన తెలంగాణ ఉద్యమాన్ని గల్లీ నుంచి ఢిల్లీదాకా, ఢిల్లీ నుంచి అమెరికా దాకా వ్యాప్తిచేయడంలో ఆయన పాత్ర మరవలేనిది. విద్యార్థి దశ నుంచే తెలం'గానం'ఆచార్య జయశంకర్ విద్యార్థి దశ నుంచే తెలంగాణకు జరుగుతోన్న అన్యాయాల పట్ల, అసమానతల పట్ల తీవ్రంగా పోరాటం చేశారు. 1952 నాన్ ముల్కీ ఉద్యమంలోకి ఉరికి ఆనాటి నుంచి సమరశీల పాత్రను పోషించారు. ఎవరూ మాట్లాడటానికి సాహసించని కాలంలోనే 1954 విశాలాంధ్ర ప్రతిపాదనను ఎండగట్టిన ధీశాలి జయశంకర్. విశాలాంధ్ర ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ మొదటి ఎస్సార్సీ కమిషన్ ముందు హాజరై తెలంగాణ వాణిని బలంగా వినిపించిన మేధావి కొత్తపల్లి జయశంకర్. అధ్యాపకునిగా, పరిశోధకుడిగా ఆయన ఏం చేసినా తెలంగాణ కోణంలోనే నిత్యం ఆలోచించి ఆచరించే మహనీయుడు. తెలంగాణ డిమాండ్‌ను 1969 నుంచి సునిశితంగా అధ్యయనం చేస్తూ, విశ్లేషిస్తూ ప్రతీరోజూ రచనలు చేసాడు.తెలంగాణలోని ప్రతీపల్లె ఆయన మాటతో పోరాట గుత్ప అందుకున్నది. ఆయన తిరగని ప్రాంతం లేదు. తెలంగాణ విషయంలో ఆయన చెప్పని సత్యం లేదు. జాతీయ, అంతర్జాతీయ వేదికలమీద, విశ్వవిద్యాలయాల పరిశోధనా సంస్థల సభల్లో, సమావేశాల్లో తెలంగాణ రణన్నినాదాన్ని వినింపించిన పోరాట శీలి.ఉస్మానియాను తలుచుకుంటే తెలంగాణ వాడినైనందుకు గర్వంతో ఛాతి ఉబ్బుతుంది.

# హిరోషిమా ఘోర కలికి 80యేళ్లు

**-ప్రపంచాన్నిగ్రాఖ్ఖంతిలో ముంచేసిన తీరని విషాదం**

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

హిరోషిమా, నాగసాకిలపై అణ్వస్త్ర దాడులు జరిగి నేటికి (ఆగష్టు 6, 2025) 80ఏళ్లు. ప్రపంచాన్నిగ్రాఖ్ఖంతిలో ముంచేసిన తీరని విషాదం. జపాన్లో 1945 ఆగస్టో జరిగిన అణు బాంబు పేలుళ్లతో హిరోషిమాలో లక్షా 40వేల మంది, నాగసాకిలో 74వేల మందిని బలి తీసుకున్న ఉదంతం. ప్రపంచంలోనే తొలి అణు బాంబు దాడిగా పేరొందిన ఈ దాడుల ధాటికి విలవిల్లాడిన జపాన్ శత్రు దేశాలకు లొంగిపోవడంతో 1945 ఆగస్ట 14న రెండో ప్రపంచ యుద్ధం ముగిసింది. జపాన్ దేశానికి చెందిన చారిత్రక పట్టణాల్లో హిరోషిమా ఒకటి. జపాన్‌లోని అతిపెద్ద ద్వీపమైన హోంషులో ఉంది. రెండవ ప్రపంచ యుద్ధం చివరిలో అనగా.. 1945 సంవత్సరం ఆగస్టు 6వ తేదీన అగ్రదేశం అమెరికా జపాన్‌పై యురేనియం-235తో తయారు చేసిన "లిటిల్ బాయ్" అణుబాంబు దాడి జరిపింది. ప్రపంచంలో మొట్టమొదటిసారిగా అణుబాంబు దాడికి గురైన నగరం కూడా ఇదే. ఆ తర్వాత అదే ఏడాది, అదే నెల 9వ తేదీన నాగసాకిపై అమెరికా రెండో అణు బాంబు ప్లూటోనియంతో తయారుచేసిప "ఫ్యాట్ మ్యాన్" అనే అత్యంత పవర్ఫుల్ బాంబును ప్రయోగించి ఆ ప్రాంతాన్ని సర్వనాశనం చేసింది.హిరోషిమా నగరాన్ని 1589లో మోరి టెరిమోటో స్థాపించాడు. ఆ తర్వాత జరిగిన యుద్ధాల్లో ఈ నగరం మరెందరో రాజుల వశమైంది. బలమైన ఆర్థిక వ్యవస్థ మరియు సైనిక వ్యవస్థను కలిగి ఉండటం దీని సొంతం. రెండో ప్రపంచ యుద్ధంలో చుగోకు ప్రాంత సైన్యపు ప్రధాన స్థావరం హిరోషిమా నగరం కావడం విశేషం. సైన్యానికి సరఫరా చేసే అనేక ఆయుధ డిపోలు ఈ నగరంలో ఉండేవి. అందుకే ఈ నగరంపై అమెరికా కన్నుపడింది.ఫలితంగానే అమెరికా 1945, ఆగస్టు 6వ తేదీన ఉదయం గం.8.15 నిమిషాలకు బి-29 అనే బాంబర్ విమానం ద్వారా అణుబాంబును హిరోషిమాపై జారవిడిచింది. ఇలా మొదటిసారిగా అణుబాంబు ద్వారా ధ్వంసం చేయబడ్డ తొలి నగరంగా హిరోషిమా ప్రపంచ చరిత్ర పుటలకెక్కింది. అణుబాంబు దాడి జరిగిన కొన్ని క్షణాల్లోనే 70 వేల మందికి పైగా మరణించగా, అణుధూళి వల్ల మరో 90 వేల నుంచి లక్షా 40 వేల మంది మరణించినట్లు గణాంకాలు చెపుతున్నాయి.నాటి దాడికి హిరోషిమాలోని భవనాల్లో సుమారు 69 శాతం నేలమట్టమయ్యాయి. అంతేకాదు 1942లో 4,19,182గా ఉన్న నగర జనాభా అణు దాడితో 1,37,197కు చేరిందంటే దాడి ప్రభావం ఎంత తీవ్రమైనదో అర్థం చేసుకోవచ్చు. నేటికి ఈ సంఘటన జరిగి సరిగ్గా 80సంవత్సరాలు.

# ఆపరేషన్ కుంకీ సక్సెస్

తిరుపతి, ఆగస్టు 5, రాష్ట్రంలో 'ఆపరేషన్ కుంకీ' మొదలైంది. కర్ణాటక నుంచి తెచ్చిన కుంకీ ఏనుగులతో చేపట్టిన తొలి ఆపరేషన్ విజయవంతమైంది. చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం మొగిలి వద్ద మామిడి తోటలను ధ్వంసం చేస్తున్న ఏనుగుల గుంపును కుంకీలు దారి మళ్లించి, అడవుల్లోకి తరిమికొట్టాయి. కృష్ణ, జయంత్, వినాయక అనే పేరు గల కుంకీలు అటవీ ఏనుగులు పంటల వైపు రాకుండా అడ్డుకున్నాయి. మొగిలి గ్రా మ ప్రాంతంలో 15 రోజులుగా ఏనుగుల సంచారం ఉంద నే సమాచారంతో అధికారులు కుంకీ ఆపరేషన్ నిర్వహించారు. శనివారం రాత్రి నుంచి ఆదివారం ఉదయం వర కూ సాగిన ఈ ఆపరేషన్‌లో కృష్ణ అనే కుంకీ చాలా చురు గ్గా పాల్గొందని అటవీశాఖ అధికారులు సోమవారం తెలిపారు. కర్ణాటక నుంచి కుంకీ ఏనుగులను తెచ్చాక రెండు నెలల శిక్షణ అనంతరం ఈ ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించడం పట్ల ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల రైతులు, ప్రజలకు ఈ ఆపరేషన్ భరోసా ఇస్తుందన్నారు. తదుపరి ఆపరేషన్ పుంగనూరు అటవీ ప్రాంతంలో చేపడతామన్నారుమామిడి తోటలు, అరటి తోటలు, మిర్చి తోటలు ఏ పంటనైనా నాశనం చేస్తున్నాయి. రైతులు కాపలా కాసినా ఏం లాభం లేదు. కొన్నిసార్లు ఇంటి పెరటిలోకి వచ్చేసి, గదుల వరకూ చేరిపోయాయి. అటవీ శాఖ ఎంత ప్రయత్నించినా ఏనుగుల గుంపు అదుపులోకి రాలేదు. అక్కడే రంగంలోకి దిగింది 'ఆపరేషన్ కుంకీ'! ఈ సంక్షోభాన్ని అధిగమించేందుకు అటవీ శాఖ ఒక ప్రత్యేక యోచనకు వెళ్లింది. డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ అటవీ శాఖ మంత్రి కూడా కావడంతో ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సారించారు. కర్ణాటక రాష్ట్రం నుంచి కుంకీ ఏనుగులు తీసుకురావాలని నిర్ణయించారు. వీటిని సాధారణ ఏనుగులా అనుకోవద్దు. ఇవి ప్రత్యేకంగా శిక్షణ పొందిన ఏనుగులు. అడవిలో దారి తప్పిన, అల్లరి చేస్తున్న, ప్రజలకు ముప్పుగా మారిన ఏనుగుల్ని దారి మళ్లించడంలో ఇవి గజదళ పటాపంజలాలు. ఈసారి కృష్ణ, జయంత్, వినాయక్ అనే మూడు కుంకీ ఏనుగులు రంగంలోకి దిగాయి. శనివారం రాత్రి నుంచి ఆదివారం ఉదయం వరకు కొనసాగిన ఆపరేషన్‌లో ఇవి అద్భుతంగా పని చేశాయి. మొగిలి ప్రాంతంలో సంచరిస్తున్న ఏనుగుల గుంపును పంటప్రాంతాల వైపు రాకుండా అడ్డుకుని, అటవీ దారుల్లోకి మళ్లించాయి. ఎంతోకాలం తర్వాత వచ్చిన గెలుపు శబ్దం రైతులకు ఇది చిన్న విజయం కాదు. ఇది పంట రక్షణ కాదే కాదు.. ప్రాణాల రక్షణ. గత కొన్ని వారాలుగా సరిహద్దు ప్రాంత రైతులు, గ్రామస్థులు భయంతో ఇళ్లే వదిలిపెట్టి పొలాల్లోకి వెళ్లటం మానేశారు. ఈ ఆపరేషన్ విజయవంతం కావడం వల్ల, ఆ గ్రామాల్లో మళ్లీ కాస్త నిశ్చింత శాసనం నెలకొంది. ఇది కేవలం మొదటి ఆపరేషన్ మాత్రమే. కుంకీ ఏనుగులను రాష్ట్రానికి ఇచ్చిన కర్ణాటక ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకి, పర్యావరణ శాఖ మంత్రి ఈశ్వర్ ఖండ్రేకి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ ఆపరేషన్‌లో పాల్గొన్న అటవీ శాఖ అధికారులకు, మావటిలకు, కావడిలకు అభినందనలు తెలియజేశారు. కుంకీ ఏనుగులు అంటే ఏమిటి? వీటి ప్రత్యేకత ఏంటి? కుంకీలు అంటే ఏనుగుల మధ్య అంతరంగిక భాషను, సంకేతాలను అర్థం చేసుకునే శిక్షణ పొందిన ప్రత్యేక ఏనుగులు. ఇవి సాధారణ గజరాజుల్లా అల్లరి చేయవు. మార్గదర్శకుల్లా, నియంత్రకుల్లా పని చేస్తాయి. అడవిలో తప్పిపోయిన ఏనుగులకు ఇది నీ దారి కాదు.. వెనక్కి వెళ్లు అన్నట్టుగా సంకేతాలు ఇస్తాయి. అటవీ శాఖ అధికారులు, మావటిలు వీటిపై అధిక నియంత్రణ కలిగి ఉంటారు కర్ణాటక, కేరళ వంటి రాష్ట్రాల్లో ఇలాంటివి చాలా విజయవంతంగా పనిచేస్తున్నాయి. ఇప్పుడు ఆ మోడల్‌ను మొదటిసారి ఏపీకి తీసుకురావడం ఇది. రెండు నెలల శిక్షణ తర్వాత మొదటి ఆపరేషన్‌లోనే మంచి ఫలితాలు రావడం ప్రభుత్వ ప్రణాళికా విజయంలో భాగం అని చెప్పొచ్చు. ఈ తరహా చర్యల అవసరం ఎందుకు ఏర్పడింది? పర్యావరణ మార్పులు, అడవుల సంకుచితత వల్ల జంతువులు నివాస ప్రాంతాల వైపు వస్తున్నాయి. వాటికి ఆహారం దొరకడం లేదంటే, తాగునీటి కోసం బయటకు వస్తున్నాయి. కానీ వాటివల్ల పంటలు నాశనం అవుతున్నాయి. కొన్నిసార్లు ప్రజల ప్రాణాలకు కూడా ముప్పు ఏర్పడుతోంది. ఏనుగులు అతి పెద్ద వన్యమృగాలు కావడంతో, ఇవి రోడ్డుపైకి వచ్చాయంటే ఆ ప్రాంతమంతా అల్లకల్లోలం అవుతుంది. అందుకే వాటిని హింసించకుండా, వాటిని గమనించగలిగే, క్రమబద్ధంగా అడవిలోకి మళ్లించగలిగే మార్గంగా కుంకీలు ఉపయోగపడతాయి. ఇదే మొదటి అడుగు.. మరెన్నో ముందున్నాయి! పవన్ కళ్యాణ్ చెప్పినట్టుగా ఈ విజయవంతమైన మొదటి ఆపరేషన్‌తో ఏపీ ప్రభుత్వం ఆపరేషన్ కుంకీని మరింత విస్తరించబోతోంది. తదుపరి ఆపరేషన్‌ను పుంగనూరు అటవీ ప్రాంతంలో చేపట్టేందుకు ఏర్పాట్లు మొదలయ్యాయి. సరిహద్దు రైతులకు భరోసా ఇవ్వడమే కాకుండా, వన్యప్రాణుల్ని హింసించకుండా నిర్వహించే విధానానికి ఇది మార్గదర్శకమవుతుంది. ఏనుగులు అడవిలో ఉన్నాయంటే.. అటవీ సంపద. కానీ అదే ఏనుగులు గ్రామాల్లోకి వస్తే ప్రమాదం. ఈ రెండు మధ్య సానుకూల సమతుల్యత కోసం కుంకీ ఏనుగుల జోక్యం అనివార్యం. ఈ విజయవంతమైన ఆపరేషన్‌కు అటవీ శాఖకు అభినందనలు తెలపాల్సిందే. అదే సమయంలో, రైతులకు నిజమైన భరోసా ఇచ్చేందుకు ప్రభుత్వం చూపుతున్న తక్షణ చర్యలకు ప్రజల నుంచే మంచి స్పందన రావాలి. ఆపరేషన్ కుంకీతో సరిహద్దు ప్రాంత రైతులకి భరోసా. ? కుంకీ ఏనుగుల తొలి ఆపరేషన్ విజయవంతం? పంటల్ని ధ్వంసం చేస్తున్న ఏనుగుల్ని.. కుంకీలు దారి మళ్లించాయి? తొలి ఆపరేషన్ విజయవంతం చేసిన అటవీ శాఖ అధికారులు, సిబ్బందికి అభినందనలంటూ ట్వీట్ చేశారు. ఏనుగుల గుంపుల బారి నుంచి పంటలు, ప్రజల ప్రాణాలను కాపా డే దిశగా సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్ర భుత్వం ప్రణాళికాబద్ధంగా పని చేస్తోందని, ఈక్రమంలో కుంకీలతో చేపట్టిన తొలి ప్రయత్నం ఫలించడానికి కృషి చేసిన మావటీలు, అటవీ అధికారులకు ఆయన అభినందనలు తెలిపారు. అడగ్గానే కుంకీ ఏనుగులు ఇచ్చిన కర్ణాటక సీఎం సిద్దరామయ్య, అటవీమంత్రి ఈశ్వర్ ఖండ్రేకు పవన్ మరోసారి కృతజ్ఞతలు తెలిపారు.

## గల్లా రీ ఎంట్రీ...



గుంటూరు, ఆగస్టు 5, డీపీలోకి వస్తా, రాజకీయాల్లోకి రీ ఎంట్రీ ఇస్తానంటున్నారు మాజీ ఎంపీ గల్లా జయదేవ్ . ఆయన హర్యానా మాజీ డిప్యూటీ సీఎం దుష్యంత్ సింగ్ చౌతాలాతో కలిసి చిత్తూరు జిల్లా కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామిని దర్శించుకున్నారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలను అందుకున్నారు.. పొలిటికల్ రీ ఎంట్రీపై మీడియా ప్రతినిధుల అడిగిన ప్రశ్నలకు గల్లా జయదేవ్ స్పందించారు. ' దేవుడి అనుగ్రహం, నా అవసరం ఉంటే మళ్లీ రాజకీయాల్లోకి వస్తా.. పార్టీ పెద్దలతో చర్చిస్తున్నాను. రాజ్యసభ ఎంపీగా వస్తాను. నేను ప్రజా సేవకు ఎప్పుడు సిద్ధంగా ఉంటాను.. కానీ సరైన సమయం వచ్చినప్పుడు మాత్రమే రాజకీయ నిర్ణయాలు తీసుకుంటాను' అని తేల్చి చెప్పారు.రాష్ట్ర విభజన తర్వాత గల్లా జయదేవ్ తన తల్లి, మాజీ మంత్రి గల్లా అరుణకుమారితో కలిసి టీడీపీలో చేరారు. గల్లా జయదేవ్ 2014 ఎన్నికల్లో గుంటూరు ఎంపీగా టీడీపీ తరఫున పోటీచేసి విజం సాధించారు. గల్లా అరుణకుమారి చంద్రగిరి నుంచి ఎమ్మెల్యేగా పోటీచేసి ఓడిపోయారు. గల్లా జయదేవ్ పార్లమెంట్ వేదికగా చేసిన ప్రసంగాలకు ప్రశంసలు వచ్చాయి. జయదేవ్ 2019 ఎన్నికల్లో గుంటూరు నుంచి ఎంపీగా పోటీచేసి మరోసారి విజయం సాధించారు. అయితే ఆయన అనూహ్యంగా 2024 ఎన్నికలకు ముందు తాను రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. ఆ తర్వాత ఆయన తన వ్యాపారాల్లో బిజీ అయ్యారు. గల్లా జయదేవ్ స్థానంలో పెమ్మసాని చంద్రశేఖర్ టీడీపీ తరఫున గుంటూరు ఎంపీగా పోటీచేసి విజయం సాధించారు.. ఏకంగా కేంద్రమంత్రి అయ్యారు. జయదేవ్ రాజకీయాల్లో కొనసాగి ఉంటే కచ్చితంగా కేంద్రమంత్రి అయ్యేవారనే టాక్ నడిచింది.జగన్ మందలించాల్సిందిపోయి ఇలా చేస్తే ఎలా.. చంద్రబాబుజయదేవ్ తండ్రి గల్లా రామచంద్రనాయుడు ప్రముఖ పారిశ్రామికవేత్త.. వారు అమర రాజా గ్రూప్‌ను నడిపిస్తున్నారు. జయదేవ్ తల్లి అరుణ కుమారి గతంలో కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేశారు.. మంత్రి పదవులు చేపట్టారు. గల్లా జయదేవ్ సతీమణి పద్మిని ప్రముఖ నటుడు సూపర్‌స్టార్ కృష్ణ కుమార్తె.. సూపర్ స్టార్ మహేశ్ బాబు జయదేవ్‌కు బావమరిది అవుతారు. అంతేకాదు జయదేవ్ కుమారుడు అశోక్ కూడా ఒకటి, రెండు సినిమాలు తీశారు.

## సామర్లకోట ట్రిపుల్ మర్డర్ కేసుని ఛేధించిన పోలీసులు

సామర్లకోటసామర్లకోటలో జరిగిన తల్లి, ఇద్దరు కూతుర్ల హత్య కేసును పోలీసులు ఛేదించారు. వాళ్లను చంపింది సురేష్ అనే వ్యక్తి అని నిర్ధారించారు. నిందితుడు సురేష్ని పాలకొల్లులో అదుపులోకి తీసుకున్నారు. సురేష్తో మృతురాలి మాధవికి వివాహేతర సంబంధం ఉందని వెల్లడించారు. ఈ మధ్య.. మాధురి, సురేష్ మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో సురేష్ కోపంతో మాధురి, పుష్ప, జెస్సీలని సురేష్ హత్య చేసినట్లు పోలీసులు తేల్చారు.

## పవన్ .. వన్ గా ఎదుగుతారా

### కాపు సామాజిక వర్గంలో చర్చ



అనంతపురం, ఆగస్టు 5,జనసేన అధినేత పవన్ కల్యాణ్ కు ఎన్నికలకు ముందు ఉన్న పొలిటికల్ పాపులరిటీ ఇప్పుడు ఉందా? లేదా? అన్న చర్చజరుగుతుంది. విపక్షాలు సయితం పవన్ కల్యాణ్ ను అంత తేలిగ్గా విమర్శించడానికి ముందుకు రావడం లేదు. అందుకు ఒకే ఒక ప్రధానకారణం.. పవన్ కల్యాణ్ వెంట లక్షలాది మంది అభిమానులు ఉండటం ఒక కారణమయితే .. మరొకవైపు ప్రధానమైన, అధికారంలోకి రావడానికి ఎక్కువ స్థానాలు గెలిచి పాలన పగ్గాలు చేపట్టడానికి నెలవైన తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలే కారణం. పవన్ కల్యాణ్ కు గత ఎన్నికల్లో కేవలం అభిమానులు మాత్రమే కాకుండా కాపు సామాజికవర్గం కూడా వెనక నిలబడింది. తమ నేత అధికారంలోకి వస్తారని భావించి అందరూ ఒక్కటయి పవన్ కు సపోర్టు చేశారు. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన ఏడాది గడిచిన తర్వాత పవన్ కల్యాణ్ కు తాము చొక్కాలు చించుకుని మద్దతిచ్చినా తమ వైపు చూడటం లేదన్న బాధ కాపు సామాజికవర్గంలో వ్యక్తమవుతుంది. ముఖ్యంగా తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల్లో కాపు సామాజికవర్గం తీవ్రమైన అసంతృప్తితో ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. పవన్ కల్యాణ్ కు మద్దతిచ్చినందు వల్ల తమకు ప్రత్యేకంగా జరిగిన ఉపయోగం లేదని, తమ ప్రయోజనాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలోనూ పవన్ కల్యాణ్ సరిగా వ్యవహరించడం లేదని సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. తమకు న్యాయపరంగా దక్కాల్సిన పథకాలు కూడా అందడం లేదని వారు వాపోతూ కామెంట్స్ పెడుతున్నారు. పథకాలు.. పదవులు... అధికారానికి రావడానికి తామే ప్రధాన కారణమని తెలిసినా పవన్ కల్యాణ్ మాత్రం దానిని పట్టించుకోకుండా కేవలం ఉప ముఖ్యమంత్రి గానే ఉంటూ కూటమి ప్రభుత్వంలో ఒక మంత్రిగానే వ్యవహరిస్తున్నారన్న అభిప్రాయం వారిలో ఏర్పడిందంటున్నారు. తమకు అవసరమైన సాయం చేయలేనప్పుడు మనోడు అనుకోవడం కూడా వృధాయేనని బహిరంగంగా కామెంట్స్ చేస్తున్నారు. కనీసం రాజకీయ పదవులు కావచ్చు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు కావచ్చు. తమను దూరం పెట్టినా కూడా పవన్ ప్రశ్నించడం లేదని అంటున్నారు. అయితే పవన్ కల్యాణ్ సన్నిహితులు మాత్రం లబ్దిదారుల అర్హత ఉన్నవారందరికీ కులాలు, మతాలకు అతీతంగా పథకాలు అందుతున్నాయని, ఇందులో ప్రత్యేకించి సిఫార్సు చేయడం ఉండదని అంటున్నారు. మొత్తం మీద ఏడాది తర్వాత పవన్ పాపులారిటీపై కాపు సామాజికరవర్గంలో చర్చ జరుగుతోంది.

## ప్రైవేట్ సైన్యం మధ్యలో జగన్

నెల్లూరు, ఆగస్టు 5, జన్మోహన్ రెడ్డి భద్రతపై కీలక నిర్ణయం తీసుకున్నారా? ప్రైవేటు టీం తో సెక్యూరిటీ నియామకం జరిగిందా? ఓ 40 మంది టీం ఇకనుంచి భద్రత కల్పించనుందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. మొన్నటి ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓడిపోయింది. కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కలేదు. దీంతో ప్రోటోకాల్ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వ పరంగా సరైన భద్రత కల్పించడం లేదు. దీనిపై జగన్మోహన్ రెడ్డి న్యాయ పోరాటం చేస్తున్నారు కూడా. అయితే తాజాగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఒక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఆర్మీలో రిటైర్ అయిన వారితో కూడిన బృందాన్ని భద్రత కోసం వినియోగించుకున్నట్లు సమాచారం. ఇప్పటికే ఓ 40 మందిని ఎంపిక చేస్తారని.. ఈనెల 6న కర్నూలు జిల్లా డోన్ టూర్ లో వారు విధుల్లో చేరనున్నట్లు తెలుస్తోంది.వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో జగన్ భద్రత కోసం వేలాది మంది పోలీసులను వినియోగించుకునే వారన్న విమర్శ ఉంది. జగన్ జిల్లాల పర్యటనకు వెళ్ళినప్పుడు కూడా పోలీసులు భారీగా మోహరించేవారు. అప్పట్లో పోలీస్ సేవలను దుర్వినియోగం చేశారన్న విమర్శలను జగన్మోహన్ రెడ్డి మూటగట్టుకున్నారు. అయితే ఏపీలో అధికారం కోల్పోయేసరికి జగన్మోహన్ రెడ్డికి భద్రత తగ్గించింది ఏపీ ప్రభుత్వం. కనీసం ప్రతిపక్ష హోదా కూడా లేకపోవడంతో.. ఓ సామాన్య ఎమ్మెల్యే గానే ఆయనకు రక్షణ ఉంది. అయితే ఓ మాజీ ముఖ్యమంత్రిగా, ఒక పార్టీ అధినేతగా సరైన భద్రత కల్పిస్తూ వస్తున్నారు. అయితే ఈ భద్రత తనకు ఎంత మాత్రం చాలడం లేదని.. పైగా జిల్లాల పర్యటనలో అపశృతుల చోటు చేసుకున్న దృష్ట్యా భద్రత పెంచాలని జగన్మోహన్ రెడ్డి కోరుతూ వచ్చారు. అయితే ఇప్పటికే దీనిపై న్యాయపరంగా పోరాటం చేస్తున్నారు. అయితే నిబంధనల మేరకు తాము భద్రత కల్పిస్తున్నామని.. జగన్మోహన్ రెడ్డి విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం చేయడం లేదని రాష్ట్ర ప్రభుత్వం చెబుతోంది.ఇటీవల జగన్మోహన్ రెడ్డి జిల్లాల పర్యటన సమయంలో అపశృతులు దొర్లుతున్నాయి. పార్టీ శ్రేణులు కాన్వాయ్ పై దూసుకు వస్తున్నారు. ఈ క్రమంలో జగన్మోహన్ రెడ్డి అసౌకర్యానికి గురవుతున్నారు. అందుకే ఆర్మీలో రిటైర్మెంట్ తీసుకున్న మెడికల్లాంటి ప్రైవేటు సైన్యాన్ని ఏర్పాటు చేసుకున్నారు జగన్మోహన్ రెడ్డి. ఓ 40 మందితో కూడిన బృందాన్ని జగన్మోహన్ రెడ్డి భద్రతకు నియమించారు. జగన్ జిల్లాల పర్యటన చేసిన సమయంలో రోప్ వేతోపాటు ఇతరత్రా భద్రత కల్పించనుంది ఈ బృందం. ఈనెల 6న డోన్లో మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి కుమారుడు వివాహం జరగనుంది.

## పర్యటనలకే పరిమితమా



విజయవాడ, ఆగస్టు5, వైసీపీ అధినేత వైఎస్ జగన్ జిల్లా పర్యటనల్లో ఊపు కనిపిస్తుంది. కానీ క్షేత్రస్థాయిలో మాత్రం వైసీపీ గత ఐదేళ్ల పాలనపై మాత్రం ప్రజల మనసుల నుంచి తొలగిపోలేదు. జిల్లా పర్యటనలు సక్సెస్ అయినంత మాత్రాన సరిపోదు. గ్రౌండ్ లెవెల్ లో ఓటు బ్యాంకును పెంచుకునే ప్రయత్నం చేయాల్సి ఉంటుంది. కానీ జగన్ ఆ పని చేయకుండా తాను జిల్లాల్లో పర్యటిస్తూ కేవలం క్యాడర్, లీడర్ కు దగ్గరవుతున్నారు తప్పించి గత ఎన్నికల సమయంలో దూరమయిన వర్గాలను దగ్గరకు చేసుకునే ప్రయత్నం మాత్రం చేయడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. కేవలం పర్యటనలతోనే పార్టీకి హైప్ తెచ్చే ప్రయత్నం కొంత వరకూ సక్సెస్ అవుతుందేమో కాని, గెలిచేటంత లేదని మాత్రం వైసీపీ నేతలే చెబుతున్నారు. జగన్ జిల్లాల పర్యటనలు కూడా అధికార పక్షానికి విమర్శలు చేయడానికి ఊతమిచ్చే విధంగానే మారుతున్నాయి. పరామర్శల పేరుతో జగన్ జైలు యాత్రలు చేస్తున్నారు తప్పించి ప్రజలకు ఉపయోగపడే పర్యటనలు చేయడం లేదని పార్టీ నేతలే అంటున్నారు. ఇప్పటి వరకూ కేసులు నమోదయి జైళ్లలో ఉన్న నేతలను, జిల్లాల్లో పార్టీ ముఖ్య నేతల పరామర్శలకే పరిమితమవుతున్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంపై జగన్ క్షేత్రస్థాయిలో కార్యక్రమాలను పార్టీ నేతలకు, కార్యకర్తలకే వదిలేశారు. తాను మాత్రం ఇప్పటి వరకూ ప్రజా సమస్యలపై ఆందోళనకు మాత్రం దిగలేదన్నవిమర్శలు సొంత పార్టీ నేతల నుంచి వినిపిస్తున్నాయి. రైతుల సమస్యలపై గుంటూరు, పొదిలి, బంగారు పాళ్యం వెళ్లినప్పటికీ ఎక్కువ యాత్రలు నేతల పరామర్శకేనని అంటున్నారు. 2019 ఎన్నికలకు ముందు జరిగిన విషయాలను ఈ సందర్భంగా నేతలు గుర్తు చేస్తున్నారు. గతంలో జగన్ వివిధ అంశాలపై నిరాహార దీక్షలతో పాటు ధర్నాలుకూడా చేశారని, కానీ ఇప్పుడు ఆందోళన విషయంలో మాత్రం పాలు పంచుకోకుండా నేతలకే అప్పజెప్పడంపై కొందరు నేతలు కూడా అభ్యంతరం తెలుపుతున్నారు. ఆ దీక్షలు.. ధర్నాలు జగన్ ను లీడర్ గా చేశాయి. కానీ ఇప్పుడు మాత్రం పరామర్శలకు, ఓదార్పు యాత్రలకు మాత్రమే పరిమితమవుతున్నారని, గత ప్రభుత్వంలో తీసుకున్న నిర్ణయాలపై అధికార పార్టీ దూకుడు పెంచుతుంటే జగన్ మాత్రం నిదానంగా వ్యవహరించడం మాత్రం క్యాడర్ ను కూడా ఒకింత అయోమయంలోకి నెడుతుంది. ఇప్పటికైనా జగన్ ప్రజా సమస్యలపై నేరుగా పోరాటం చేస్తే గెలుపునకు దగ్గరవుతామన్న కామెంట్స్ వినపడుతున్నాయి.

## రగులుతున్న రాప్తాడు...

అనంతపురం, ఆగస్టు 5, రాయలసీమలో ఫ్యాక్షన్ తగాదాలు ఇంకా సమసిపోయినట్లు కనిపించడం లేదు. ఇటు వైసీపీ, అటు టీడీపీ నేతలు చేస్తున్న కామెంట్స్ ఇందుకు నిదర్శనం. పరిటాల రవి హత్య తర్వాత కొన్నాళు పాటు ప్రశాంతంగా ఉన్న అనంతపురం జిల్లాలో తిరిగి ఘర్షణ వాతావరణం తలెత్తింది. తాడిపత్రిలో జేసీ ప్రభాకర్ రెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డిల మధ్య మాటల యుద్ధం పీక్స్ కు చేరుకుంది. తాడిపత్రిలోకి పెద్దారెడ్డిని అడుగుపెట్టనివ్వనని జేసీ, ఎలా అడ్డుకుంటాడో చూస్తానంటూ పెద్దారెడ్డి సవాళ్లు, ప్రతిసవాళ్లు విసురుకుంటున్నారు. ఇదే రకమైన వ్యవహారం ఇప్పుడు అదే జిల్లాలోని రాప్తాడు నియోజకవర్గంలోనూ కనిపిస్తుంది. మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి, ప్రస్తుత ఎమ్మెల్యే పరిటాల సునీత మధ్య వార్ మొదలయింది. ఇద్దరు నేతలు తగ్గేదేలేదంటున్నారు. రాప్తాడులో కొంతకాలం జగన్ పర్యటించిన తర్వాత ఇది మరింత తీవ్రంగా మారింది. రాప్తాడు నియోజకవర్గంలో అవినీతిపైన తాను పోరాటం చేస్తానని తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి అంటుంటే.. గత ప్రభుత్వంలోనే అవినీతి విచ్చలవిడిగా జరిగిందని, త్వరలో తోపుదర్తి ప్రకాశ్ రెడ్డి జైలుకు వెళ్లడం ఖాయమని సునీతమ్మ అంటున్నారు. దీనిపై ప్రకాశ్ రెడ్డి స్పందించారు. తాను నాలుగైదు నెలలకు జైలుకు వెళ్లనని ఇరవై 0సంవత్సరాల పాటు జైలుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నానంటూ ప్రకాష్ రెడ్డి బహిరంగంగా ప్రకటించారు. గతంలోనూ పరిటాల రవీంద్ర అరాచకాలపై తాను పోరాడిన విషయాన్ని ఆయన గుర్తు చేస్తున్నారు. తాను మానసికంగా సిద్ధంగా ఉన్నానని కూడా చెప్పారు అయితే దీనికి పరిటాల సునీత ఘాటుగా స్పందించారు. తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి వ్యాఖ్యలు చూస్తుంటే మళ్లీ హత్యలు చేసేందుకు సిద్ధమైనట్టు కనిపిస్తోందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఇరవై ఏళ్లు జైలులో ఉండాలంటే హత్యలు చేసే వెళ్లాలని, అలాంటి ఆలోచనలు ఏమైనా ఉంటే మానుకొని జాగ్రత్తగా ఉండు ప్రకాష్ రెడ్డి అంటూ సునీతమ్మ హెచ్చరించారు. తాము నీలాగా ఆలోచిస్తే.. నువ్వు ఇంత స్వేచ్ఛగా మాట్లాడగలుగుతావా అని ప్రశ్నించారు. గతంలో జరిగిన చరిత్రను వక్రీకరిస్తూ మీ పార్టీ నాయకులు, కార్యకర్తలను రెచ్చగొడుతున్నావంటూ మండిపడ్డారు. పరినువ్వు చేసిన పాపాలు పండాయని.. జైలుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉండాలని పరిటాల సునీత సూచించారు. తమ ప్రభుత్వంలో అంతా చట్ట ప్రకారం ఉంటుంది కాబట్టే నీ జైలు బాటకు కాస్త సమయం పడుతోందన్నారు. దీంతో రాప్తాడు నియోజకవర్గంలో ఎప్పుడు ఏం జరుగుతుందన్న టెన్షన్ నెలకొంది.

### సకల కోటి జీవరాశికి మూలం మార్తాండ(సూర్యుడు)

బ్రహ్మంగారిమఠం ,సకల కోటి జీవరాశికి మూలం సూర్య దేవుడని రచయిత చరిత్రకారుడు బొమ్మిశెట్టి రమేష్ అన్నారు.సోమవారం ఆయన వల్లూరు మండలం లోని పుష్పగిరి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యంత ప్రసిద్ధి చెందిన దక్షిణ కాశీ,పంచ నదీ క్షేత్రం పుష్పగిరిలోని సూర్య భగవానుని విగ్రహం హైదరాబాద్ మెగా సిటీలోని బి.యం బిర్లా సైన్స్ మ్యూజియంలో ఉందని ఆదివారం సీనియర్ జర్నలిస్ట్ బొమ్మి శెట్టి మోహన్ తనకు చెప్పారని రమేష్ తెలిపారు. ఆ విగ్రహం సూర్య దేవుని విగ్రహమని,14వ శతాబ్దం నాటిదని పురావస్తు శాఖ వారు స్పష్టంగా రాశారని చెప్పారు. విశ్వానికి వెలుగునిచ్చేవారు సూర్యుడు. తన బంగారు రథంలో ఏడు గుర్రాలతో ఆకాశంలో ప్రయాణిస్తాడని తెలిపారు. ఇది ఒక నక్షత్రం. హైడ్రోజన్, హీలియం వాయువులమిళితమన్నారు. పూషణ,ప్రభాకర,కతి రవన్,వివస్వత్ అనునామాలు సూర్యదేవునికి ఉన్నాయని తెలిపారు. కశ్యపుడు,అదితి వీరి తల్లిదండ్రులనన్నారు.

# ప్రతిరోజు సబ్బుతోనే స్నానం చేస్తున్నారా?... ఇది తెలుసుకోండి!



ప్రతిరోజు మనం కచ్చితంగా స్నానం చేయాల్సిందే. ఎక్కడెక్కడో తిరిగివస్తాం. దీంతో దుమ్ము, ధూళి శరీరానికి అతుక్కుపోతాయి. చాలామంది రాత్రివేళ స్నానం చేయకుండా నిద్రపోతారు. కచ్చితంగా రెండుపూటలా స్నానం చేస్తేనే మంచి ఆరోగ్యం మన సొంతమవుతుంది. స్నానానికి సుబ్బ తప్ప వేరే ప్రత్యామ్నాయం లేదు. సబ్బుతోనే అందరూ స్నానం చేస్తుంటారు. ఎక్కడో మారుమూల పల్లెటూళ్లోను, ఇంకెక్కడో సున్నిపిండితో, శనగపిండితో, ఆయుర్వేద మూలికలతో తయారుచేసినవాటితో స్నానం చేసేవారు ఉంటారు. సబ్బుతో స్నానం చేయడంవల్ల కలిగే నష్టాలను తెలుసుకుందాం. కలిగే నష్టాలు సబ్బు మన రోజువారి జీవితంలో ఒక ముఖ్యమైన భాగం. ఇది చర్మాన్ని శుభ్రపరచి, బ్యాక్టీరియాను తొలగించడానికి సహాయపడుతుంది. అయితే, అతిగా సబ్బు వాడటం వల్ల చర్మం పొడిబారడం, చికాకు రావడం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. చర్మం పొడిబారడం... సబ్బు చర్మంపై ఉన్న సహజ నూనెలను తొలగించడం వల్ల చర్మం పొడిబారి, దురద రావడం, చిటకలు రావడం జరుగుతుంది. చర్మం జూఊ స్థాయిలో మార్పు... సబ్బు చర్మం జూఊ స్థాయిని మారుస్తుంది. ఇది చర్మం రక్షణ కవచాన్ని దెబ్బతీసి, బ్యాక్టీరియా సంక్రమణకు దారితీస్తుంది. ఎక్జిమా, చర్మం అలర్జీలు... కొంతమందికి సబ్బులోని రసాయనాల పట్ల అలర్జీ ఉంటుంది. ఇది ఎక్జిమా, చర్మం ఎర్రబడటం, దురద వంటి సమస్యలకు దారితీస్తుంది. ఇష్టంగా బిస్కెట్లు తింటున్నారా? ఇవి తెలుసుకోండి..!!" చర్మం ముడతలు పడుతుంది చర్మం ముడతలు పడటం... అధికంగా సబ్బు వాడటం వల్ల చర్మం ముడతలు పడే ప్రక్రియ వేగంగా జరుగుతుంది. చర్మం సహజ రక్షణ కవచం దెబ్బతింటుంది... చర్మంపై ఉండే సహజ నూనెలు, బ్యాక్టీరియా చర్మాన్ని రక్షించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. సబ్బు వాడటం వల్ల ఈ రక్షణ కవచం దెబ్బతింటుంది. మృదువైన సబ్బును ఎంచుకోండి... కఠినమైన సబ్బుల కంటే మృదువైన సబ్బులు చర్మానికి హాని కలిగించవు. జూఊ బ్యాలెన్స్ సబ్బును ఎంచుకోండి... చర్మం జూఊ స్థాయిని కాపాడే సబ్బులను ఎంచుకోవాలి. పారబెన్స్, సల్ఫేట్స్ లేని సబ్బులను ఎంచుకోకపోతే వీటిల్లో ఉండే రసాయనాలు చర్మానికి హాని కలిగిస్తాయి. సహజ సబ్బులను ఎంచుకోండి... ఆవాలు, వేప, కలబంద వంటి సహజ పదార్థాలతో తయారైన సబ్బులు చర్మానికి మంచివి. ఎప్పుడు సబ్బు వాడకూడదంటే.. చర్మం చాలా పొడిగా ఉన్నప్పుడు... పొడి చర్మం ఉన్నవారు రోజుకు ఒకసారి మాత్రమే సబ్బు వాడాలి. చర్మంపై ఏదైనా ఇన్ఫెక్షన్ ఉన్నప్పుడు... ఇన్ఫెక్షన్ ఉన్న చర్మంపై సబ్బు వాడటం వల్ల ఇన్ఫెక్షన్ మరింత తీవ్రమవుతుంది. చర్మం చాలా సున్నితంగా ఉన్నప్పుడు... సున్నితమైన చర్మం ఉన్నవారు సబ్బు బదులు క్లెన్సర్‌లను వాడాలి. సబ్బు మన శరీరాన్ని శుభ్రపరచడానికి ఉపయోగపడుతుంది అయితే, అతిగా వాడటం వల్ల చర్మానికి హాని కలిగిస్తుంది. కాబట్టి, సబ్బును జాగ్రత్తగా ఎంచుకుని, తగిన మోతాదులో వాడాలి. చర్మ సంబంధిత సమస్యలు ఉన్నట్లయితే, చర్మ వైద్యునిని సంప్రదించడం ఉత్తమం

# అర్ధరాత్రి బిర్యానీ తింటున్నారా? అయితే మీకు అర్థాయుస్సే!

బిర్యానీ భారతదేశంలో చాలా ప్రసిద్ధి చెందిన వంటకం. దీనిని రైస్, మాంసం (చికెన్, మటన్, చేపలు, రొయ్యలు), కూరగాయలు , సుగంధ ద్రవ్యాలతో తయారు చేస్తారు. బిర్యానీ రుచికరమైనది అయినప్పటికీ, దానిని ఎక్కువగా తినడం ఆరోగ్యానికి మంచిది కాదు. అయితే బిర్యానీ తినడం పగలు కంటే నైట్ తినడం ఆరోగ్యానికి అంత మంచిది . కొంత మంది వేళపాళ లేకుండా తినేస్తారు. ముఖ్యంగా అర్ధరాత్రి బిర్యానీ తినడం చాలా మందికి ఇష్టమైన అలవాటుగా ఉండవచ్చు, కానీ ఇది ఆరోగ్యానికి అనేక సమస్యలను కలిగిస్తుంది. బిర్యానీలో అధిక మొత్తంలో నూనె, కొవ్వులు మరియు కార్బోహైడ్రేట్లు ఉంటాయి, ఇవి రాత్రిపూట జీర్ణం కావడం కష్టం. అర్ధరాత్రి బిర్యానీ తినడం వల్ల కలిగే సమస్యలు: అర్ధరాత్రి బిర్యానీ తినడం వల్ల జీర్ణక్రియ మందగిస్తుంది. ఇది కడుపు ఉబ్బరం, గ్యాస్, అజీర్ణం , మలబద్ధకం వంటి సమస్యలకు దారితీస్తుంది. రాత్రిపూట జీర్ణక్రియ నెమ్మదిగా జరుగుతుంది కాబట్టి, అధిక కొవ్వు , నూనెలు కలిగిన బిర్యానీని జీర్ణం చేయడం కష్టం. బిర్యానీలో అధిక కేలరీలు ఉంటాయి. రాత్రిపూట తక్కువ శారీరక శ్రమ ఉంటుంది కాబట్టి, ఈ కేలరీలు కొవ్వుగా మారతాయి, దీనివల్ల బరువు పెరుగుతారు. అర్ధరాత్రి బిర్యానీ తింటే నిద్రకు ఆటంకం కలుగుతుంది. జీర్ణక్రియ జరుగుతున్నప్పుడు శరీరం పనిచేస్తూ ఉంటుంది, దీనివల్ల నిద్ర పట్టదు లేదా నిద్ర నాణ్యత తగ్గుతుంది. "ఇష్టంగా బిస్కెట్లు తింటున్నారా? ఇవి తెలుసుకోండి..!!" బిర్యానీలో అధిక కొవ్వులు ఉంటాయి, ఇవి రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిని పెంచుతాయి. ఇది గుండె జబ్బులు , ఇతర గుండె సంబంధిత సమస్యలకు దారితీస్తుంది. అర్ధరాత్రి బిర్యానీ తింటే గుండెల్లో మంట వచ్చే అవకాశం ఉంది. బిర్యానీలో ఉండే మసాలాలు ,నూనెలు కడుపులో ఆమ్లాలను పెంచుతాయి. దీనివల్ల గుండెల్లో మంట కలుగుతుంది. బిర్యానీలో ఉప్పు ఎక్కువగా ఉంటుంది, ఇది రక్తపోటును పెంచుతుంది. అధిక రక్తపోటు గుండె జబ్బులు , స్ట్రోక్‌కు దారితీస్తుంది. బిర్యానీలో అధిక కార్బోహైడ్రేట్లు ఉంటాయి, ఇవి రక్తంలో చక్కెర స్థాయిని పెంచుతాయి. ఇది మధుమేహం వచ్చే ప్రమాదాన్ని పెంచుతుంది. బిర్యానీలో ఉప్పు ఎక్కువగా ఉండటం వల్ల శరీరంలో నీటి నిలుపుదల జరుగుతుంది. ఇది కాళ్ళు , చేతులు వాపుకు దారితీస్తుంది. ఖనీలివతీవట ఃఎ ఃబీటణవబి 2025 : బడ్జెట్ వేళ నిపుణులు ఇచ్చే "గుండె దడగా ఉంటుందా? ఇది తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు సంకేతమా..?" బిర్యానీ తినాలనుకుంటే, మధ్యాహ్నం భోజన సమయంలో తినడం మంచిది. రాత్రిపూట తినాలనుకుంటే, నిద్రపోయే కనీసం 3-4 గంటల ముందు తినాలి, తద్వారా ఆహారం జీర్ణం కావడానికి తగినంత సమయం లభిస్తుంది. బిర్యానీని మితంగా తినడం మంచిది. ఒకేసారి ఎక్కువ మొత్తంలో తినడం వల్ల జీర్ణ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. బిర్యానీకి బదులుగా, తక్కువ నూనె మసాలాలు కలిగిన తేలికపాటి ఆహారాలను తీసుకోవడం మంచిది. చపాతీ, కూరగాయలు, పప్పులు మరియు సలాడ్లు తీసుకోవచ్చు. అర్ధరాత్రి బిర్యానీ తినడం ఆరోగ్యానికి మంచిది కాదు. ఇది అనేక సమస్యలకు దారితీస్తుంది. కాబట్టి, ఈ అలవాటును మానుకోవడం లేదా పరిమితం చేయడం మంచిది. ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను పాటించడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చు. మీకు ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉంటే, వైద్యుడిని సంప్రదించడం మంచిది.



# ఈ బైక్స్ నడిపిన వారికి నడుము నొప్పులు పక్కా! డాక్టర్లు కూడా తగ్గించలేరు జాగ్రత్త!

బైక్ నడపడం చాలా మందికి ఒక వ్యాయామం, వినోదం లేదా రవాణా సాధనం. కానీ, కొన్ని రకాల బైకులు, వాటిని నడిపే విధానం నడుము నొప్పికి కారణం కావచ్చు. నడుము నొప్పి అనేది చాలా సాధారణ సమస్య, ఇది బైక్ రైడర్లలో కూడా కనిపిస్తుంది. ఎలాంటి బైక్స్ నడిపితే నడుము నొప్పులు వస్తాయి? స్పోర్ట్స్ బైక్స్ కొన్ని రకాల బైకులు మరియు వాటి డిజైన్ నడుము నొప్పికి ఎక్కువ అవకాశం కలిగిస్తాయి. వాటిల్లో ఈ బైకులు రేసింగ్ , వేగవంతమైన డ్రైవింగ్ కోసం రూపొం దించబడ్డాయి. వీటిలో రైడర్ ముందుకు వంగి ఉండాలి, దీనివల్ల నడుముపై ఒత్తిడి పెరుగుతుంది. ఈ భంగిమ వెన్నుపూస , డిస్కులపై అధిక భారం వేస్తుంది, ఇది నడుము నొప్పికి దారితీస్తుంది. స్పోర్ట్స్ బైక్స్‌లో హ్యాండిల్‌బార్స్ తక్కువగా , ఫుట్‌పెగ్‌లు వెనక్కి ఉంటాయి, దీనివల్ల రైడర్ ముందుకు వంగి కూర్చోవాల్సి వస్తుంది. ఈ భంగిమ నడుము కండరాలను ఒత్తిడికి గురి చేస్తుంది."మాట తప్పితే నేను రామ్‌చరణ్ కాను: దిల్ రాజుకు హామీ" క్రూయిజర్ బైక్స్ ( ఈ బైకులు సాధారణంగా పొడవైన ప్రయాణాల కోసం రూపొంది ంచబ డ్డాయి. వీటిలో రైడర్ వెనక్కి వంగి కూర్చుంటాడు, దీనివల్ల నడుము వంపులో మార్పు వస్తుంది , నొప్పి కలుగుతుంది. క్రూయిజర్ బైక్స్‌లో సీటు వెనక్కి , హ్యాండిల్‌బార్స్ ఎత్తుగా ఉంటాయి, దీనివల్ల రైడర్ వెనక్కి వంగి కూర్చోవాల్సి వస్తుంది. ఈ భంగిమ నడుము కండరాలను, వెన్నుపూసలను ఒత్తిడికి గురి చేస్తుంది. మోటోక్రాస్ బైక్స్ (: ఈ బైకులు జంపింగ్ , కఠినమైన భూభాగాలపై నడపడానికి





రూపొందించబడ్డాయి. వీటిలో రైడర్ శరీరం నిరంతరం కదులుతూ ఉండాలి, దీనివల్ల నడుముపై ఒత్తిడి పెరుగుతుంది. నొప్పి కలుగుతుంది. మోటోక్రాస్ బైక్స్‌లో సస్పెన్షన్ ఎక్కువగా ఉంటుంది, కానీ నిరంతర కదలికలు, జంపింగ్ వల్ల నడుముపై అధిక భారం పడుతుంది. ఖీవఊనీఎఎవనిటవట ఈనీతీ జనీబీ "ఫిబ్రవరిలో వీరికే మహారాజయోగం.. మా మాటే శాసనమన్న శని సూర్యులు!" సరిగ్గా ఫిట్ కాని బైక్: బైక్ యొక్క పరిమాణం , రైడర్ యొక్క ఎత్తు సరిపోకపోతే, నడుము నొప్పి వచ్చే అవకాశం ఉంది. సీటు చాలా ఎత్తుగా లేదా చాలా తక్కువగా ఉంటే, హ్యాండిల్‌బార్స్ చాలా దూరంగా లేదా చాలా దగ్గరగా ఉంటే నడుముపై ఒత్తిడి పెరుగుతుంది. బైక్ యొక్క ఫ్రేమ్ సైజు, సీటు ఎత్తు, హ్యాండిల్‌బార్ పొజిషన్ , స్టెమ్ లెంగ్త్ రైడర్ యొక్క శరీరానికి సరిపోయేలా ఉండాలి. నడుము నొప్పికి ఇతర కారణాలు: బైక్ రకంతో పాటు, ఇతర కారణాలు కూడా నడుము నొప్పికి దారితీస్తాయి. బైక్ నడిపేటప్పుడు సరైన భంగిమలో కూర్చోకపోతే నడుము నొప్పి వస్తుంది. వెన్నుపూస నిటారుగా ఉండాలి . భుజాలు రిలాక్స్‌గా ఉండాలి. నడుము , వెనుక కండరాలు బలహీనంగా ఉంటే, నడుము నొప్పి వచ్చే అవకాశం ఉంది. కోర్ కండరాలు, వెనుక కండరాలు, కడుపు కండరాలు బలహీనంగా ఉంటే నడుముపై ఒత్తిడి పెరుగుతుంది. నడుముకు గతంలో ఏదైనా గాయం ఉంటే, బైక్ నడిపేటప్పుడు నొప్పి తిరిగి వచ్చే అవకాశం ఉంది. జనీబీ ఓజీఎ ంశ్రీబనీ ఒతినెవ "శుభవార్త చెప్పిన అక్కినేని ఫ్యామిలీ" ఎక్కువసేపు బైక్ నడపడం వల్ల నడుముపై ఒత్తిడి పెరుగుతుంది. నొప్పి కలుగుతుంది. బైక్ యొక్క వైబ్రేషన్లు కూడా నడుము నొప్పికి కారణం కావచ్చు. అధిక బరువు ఉన్నవారికి నడుముపై ఎక్కువ ఒత్తిడి ఉంటుంది, ఇది నొప్పికి దారితీస్తుంది. వయస్సు పెరిగే కొద్దీ డిస్కులు మరియు కండరాలు బలహీనపడతాయి, ఇది నడుము నొప్పికి అవకాశం కలిగిస్తుంది. నడుము నొప్పిని నివారించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు: మీ శరీరానికి సరిపోయే బైక్‌ను ఎంచుకోండి. మీ ఎత్తు మరియు శరీర నిష్పత్తికి అనుగుణంగా బైక్ ఫ్రేమ్ సైజు ఉండాలి. ప్రొఫెషనల్ బైక్ ఫిట్టింగ్ చేయించుకోవడం వల్ల మీ శరీరానికి అనుగుణంగా బైక్‌ను సెట్ చేసుకోవచ్చు. బైక్ నడిపేటప్పుడు సరైన భంగిమలో కూర్చోవడానికి ప్రయత్నించండి. వెన్నుపూస నిటారుగా, భుజాలు రిలాక్స్‌గా మరియు మోచేతులు కొద్దిగా వంగి ఉండాలి. నడుము , వెనుక కండరాలను బలోపేతం చేయడానికి వ్యాయామాలు చేయండి. కోర్ వ్యాయామాలు, ప్లాంక్స్, బ్రిడ్జెస్ మరియు బ్యాక్ ఎక్స్‌టెన్షన్స్ నడుము నొప్పిని నివారించడంలో సహాయపడతాయి. ఎక్కువసేపు బైక్ నడపకుండా మధ్యమధ్యలో విరామం తీసుకోండి. ప్రతి గంటకు కనీసం 10-15 నిమిషాలు విరామం తీసుకోవడం మంచిది. బైక్ నడపడానికి ముందు , తరువాత స్ట్రెచింగ్ చేయండి. నడుము, వెనుక మరియు కాళ్ళ కండరాలకు స్ట్రెచింగ్ చేయడం వల్ల నొప్పిని నివారించవచ్చు. బైక్ యొక్క వైబ్రేషన్లను తగ్గించడానికి సీటు మరియు హ్యాండిల్‌బార్ గ్రిప్స్‌ను మార్చవచ్చు.అధిక బరువు ఉంటే, బరువు తగ్గడం వల్ల నడుముపై ఒత్తిడి తగ్గుతుంది. రెగ్యులర్ వ్యాయామం చేయడం వల్ల కండరాలు బలపడతాయి మరియు నడుము నొప్పి తగ్గుతుంది. ఈ జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా బైక్ నడిపేటప్పుడు నడుము నొప్పిని నివారించవచ్చు. నొప్పి తీవ్రంగా ఉంటే లేదా తగ్గకపోతే వైద్యుడిని సంప్రదించండి. ఫిజియోథెరపీ కూడా నడుము నొప్పికి మంచి చికిత్స..

# గుండె దడగా ఉంటుందా? ఇది తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు సంకేతమా..?

గుండె దడ అంటే గుండె వేగంగా కొట్టుకోవడం లేదా దడదడలా కొట్టుకోవడం వంటి అనుభూతి. ఇది ఒక సాధారణ సమస్య, చాలా మంది జీవితంలో ఏదో ఒక సమయంలో దీనిని అనుభవిస్తారు. గుండె దడ ప్రమాదకరం కానప్పటికీ, కొన్నిసార్లు ఇది తీవ్రమైన ఆరోగ్య సమస్యకు సంకేతం కావచ్చు. గుండె దడకు గల కారణాలు: గుండె దడకు అనేక కారణాలు ఉన్నాయి, వాటిలో వోద్వేగ కారకాలు ఒకటి. ఆందోళన, ఒత్తిడి, భయం లేదా భయాందోళనలు గుండె దడకు దారితీస్తాయి. అంతే కాకుండా కెఫిన్ నికోటిన్ ( ఆల్కహాల్ మరియు కొన్ని రకాల మత్తు పదార్థాల వాడకం గుండె దడకు కారణమవుతాయి. అధిక వ్యాయామం లేదా శారీరక శ్రమ గుండె దడకు దారితీస్తుంది. గర్భం, రుతువిరతి లేదా థైరాయిడ్ సమస్యలు హార్మోన్ల మార్పులకు కారణమవుతాయి, ఇవి గుండె దడకు దారితీస్తాయి. అంతేకాకుండా వైద్య పరిస్థితులు, ముఖ్యంగా గుండె జబ్బులు, గుండె దడకు కారణమవుతాయి. వీటిలో అరిథ్మియాస్ , గుండె కవాట సమస్యలు మరియు గుండె ఆగిపోవడం వంటివి ఉన్నాయి. కొన్ని రకాల మందులు, ముఖ్యంగా ఉబ్బసం, రక్తపోటు లేదా థైరాయిడ్ సమస్యలకు చికిత్స చేయడానికి ఉపయోగించే మందులు, గుండె దడను కలిగిస్తాయి. శరీరంలో పొటాషియం, సోడియం లేదా కాల్షియం వంటి ఎలక్ట్రోలైట్ల అసమతుల్యత గుండె దడకు దారితీస్తుంది. శరీరంలో నీటి కొరత కూడా గుండె దడకు కారణమవుతుంది. "ఇష్టంగా బిస్కెట్లు తింటున్నారా? ఇవి తెలుసుకోండి..!!" గుండె దడ లక్షణాలు: గుండె దడ యొక్క ప్రధాన లక్షణం గుండె వేగంగా కొట్టుకోవడం లేదా దడదడలా కొట్టుకోవడం. ఛాతీలో కొట్టుకోవడం లేదా తేలియాడే అనుభూతి . మెడ లేదా గొంతులో కొట్టుకోవడం, మైకము, శ్వాస ఆడకపోవడం, ఛాతీ నొప్పి వంటి సమస్యలు తలెత్తుతాయి. " బరువు తగ్గాలంటే ఆకలిని తగ్గించే ఈ సూపర్ ఫుడ్స్ తినండి!" గుండె దడ నిర్ధారణ: గుండె దడకు గల కారణాన్ని గుర్తించడానికి, డాక్టర్ శారీరక పరీక్ష చేస్తారు. మీ వైద్య చరిత్రను అడుగుతారు. వారు కొన్ని పరీక్షలను కూడా సిఫార్సు చేయవచ్చు. ఎలక్ట్రో కార్డియోగ్రామ్ (ఇఅఉ), హోల్టర్ మానిటర్, ఎకోకార్డియోగ్రామ్, రక్త పరీక్షలు వంటివి సిఫార్సు చేస్తారు. గుండె దడ చికిత్స: "రాత్రుళ్ళు అసలే నిద్రపోలేకపోతున్నారా? ఇలా చేస్తే మీకు సుఖమైన నిద్ర!" గుండె దడ చికిత్స దాని కారణం మీద ఆధారపడి ఉంటుంది. చాలా సందర్భాలలో, చికిత్స అవసరం లేదు. అయినప్పటికీ, కారణం వైద్య పరిస్థితి అయితే, ఆ పరిస్థితికి చికిత్స అవసరం. కొన్ని సందర్భాల్లో, మందులు లేదా ఇతర చికిత్సలు గుండె దడను నియంత్రించడంలో సహాయపడతాయి. కొన్ని జీవనశైలి మార్పులు గుండె దడను నివారించడంలో సహాయపడతాయి. ఒత్తిడిని తగ్గించడం, కెఫిన్, ఆల్కహాల్ మరియు నికోటిన్‌ను పరిమితం చేయడం, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, తగినంత నిద్ర పోవడం వంటి వాటి ద్వారా నివారించవచ్చు. గుండె దడ గురించి మీకు ఏవైనా ఆందోళనలు ఉంటే, దయచేసి మీ డాక్టర్‌ను సంప్రదించండి.





సినిమా



# ఆసక్తికరంగా వచ్చినవాడు గౌతమ్ టీజర్



యంగ్ హీరో అశ్విన్ బాబు చేస్తున్న యాక్షన్ థ్రిల్లర్ 'వచ్చినవాడు గౌతమ్' టీజర్ సినిమా మీద ఆసక్తి ఏర్పరిచింది. ఈ సినిమాకి మామిడాల ఎం.ఆర్ కృష్ణ దర్శకత్వం వహిస్తున్నారు. అరుణశ్రీ ఎంటర్టైన్మెంట్స్ ప్రొడక్షన్ నెంబర్ 3గా రూపొందుతున్న ఈ సినిమాని నిర్మాత టి.గణపతి రెడ్డి గ్రాండ్ గా నిర్మిస్తున్నారు. ప్రవల్లిక యోగి కో - ప్రొడ్యూసర్. ఇప్పటికే విడుదలైన టీజర్ ట్రెమండస్ రెస్పాన్స్ తో సినిమాపై అంచనాలు పెంచింది. ఆగస్ట్ 1 హీరో అశ్విన్ బాబు బర్త్ డే సందర్భంగా ఆయనకి విషెష్ అందిస్తూ మేకర్స్ ఒక పవర్ ఫుల్ పోస్టర్ రిలీజ్ చేశారు. అశ్విన్ బాబు ఇం-టె-న్స్ లుక్ లో కనిపించిన ఈ పోస్టర్ అదిరిపోయింది. ఇటివలే భారీ బడ్జెట్ తో హైవోల్టేజ్ -ల్గ÷కె-మాక్స్ యాక్షన్ సీక్వెన్స్ షూట్ పూర్తి చేశారు. హై టెక్నాలజీని వాడి ఈ యాక్షన్ సీక్వెన్స్ షూట్ చేశారు. రియా సుమన్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ చిత్రంలో అయేషా ఖాన్, మురళీ శర్మ, సచిన్ ఖేడేకర్, అజయ్,÷ం గణేష్, కీలక పాత్రలు పోహిస్తున్నారు. ఈ చిత్రానికి ఎం.ఎన్. బాల్ రెడ్డి సినిమాటోగ్రఫీ, గౌర హరి మ్యూజిక్ అందిస్తున్నారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. త్వరలోనే మేకర్స్ రిలీజ్ డేట్ ని అనౌన్స్ చేయనున్నారు.

# నా రాముడు ఎప్పటికీ రామ్‌చరణే

## మహావతార్ నరసింహ డైరెక్టర్ అశ్విని కుమార్





హోంబలే ఫిల్మ్స్ బ్యానర్‌పై మహావతార్ సినిమాటిక్ యూనివర్స్నుంచి వచ్చిన తొలి మైథలాజికల్ యానిమేటెడ్ ఫీచర్ ఫిల్మ్ 'మహావతార్ నరసింహ' బాక్సాఫీస్ వద్ద హవా కొనసాగిస్తోంది. విడుదలైనప్పటి నుంచే అద్భుత రెస్పాన్స్ దక్కించుకున్న ఈ చిత్రం రెండో వీకెండ్‌లో మరింత కలెక్షన్స్ రాబడుతుంది. అడ్వాన్స్ బుకింగ్స్ పెద్ద ఎత్తున నమోదవుతుండటంతో, సినిమా హాళ్ల వద్ద సందడి నెలకొంది. ఈ విజయం నేపథ్యంలో దర్శకుడు అశ్విన్ కుమార్ కూడా చిత్రానికి మరింత బజ్ తీసుకొచ్చే భాగంగా పోస్ట్-రిలీజ్ ప్రమోషన్లలో పాల్గొంటున్నారు. ఇకపోతే, తాజాగా జరిగిన ఓ ఇంటర్వ్యూలో డైరెక్టర్ అశ్విన్ కుమార్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఒకవేళ ఈ ఫ్రాంచైజీలో లైవ్ యాక్షన్ ఫిల్మ్ తీసే అవకాశం వస్తే.. అందులో శ్రీరాముడిగా ఎవరిని తీసుకుంటారనే ప్రశ్నకు ఆయన నేరుగా రామ్‌చరణ్ పేరును చెప్పుకొచ్చాడు.నిజానికి సోషల్ మీడియాలో ఇప్పటికే రామ్‌చరణ్‌కి శ్రీరాముడి పాత్రకు భారీ డిమాండ్ ఉంది. డైరెక్టర్ అశ్విన్ కుమార్ తాజాగా చేసిన వ్యాఖ్యలు వాటికి మరింత అతన్ని ఇచ్చాయి. అయితే, దీనికి కారణం లేకపోలేదు.. ముఖ్యంగా ట్రిపుల్ ఆర్ చిత్రంలో అల్లూరి సీతారామరాజుగా రామ్‌చరణ్ చేసిన క్లైమాక్స్ విజువల్స్ చూసిన తర్వాత, అభిమానులు చరణ్ అచ్చం శ్రీరాముడిలా కనిపించారని అనేకమంది అభిప్రాయపడ్డారు. ఉత్తర భారతదేశంలోని ప్రేక్షకులలో కూడా ఈ పాత్రకు రామ్‌చరణ్‌ను మరింత దగ్గరగా అనిపించారని భావిస్తున్నారు. ఇప్పటికే మహావతార్ సినెమాటిక్ యూనివర్స్‌కు పునాది పడిపోయిన నేపథ్యంలో.. రాబోయే కాలంలో ఇందులో లైవ్ యాక్షన్ ప్రాజెక్ట్స్ కూడా రానున్నాయన్న అంచనాలు ఉన్నాయి. అందులో భాగంగా రామ్‌చరణ్ శ్రీరాముడిగా కనిపించబోతున్నారా..? అన్నది ఇప్పుడు ఆసక్తికరమైన ప్రశ్నగా మారింది. కాకపోతే ఇది ఇప్పట్లో ఖరారయ్యే విషయం కాదు. కానీ, ఈ చర్చ మాత్రం సోషల్ మీడియాలో నాన్‌స్టాప్‌గా నడుస్తోంది. అభిమానుల ఆశలు, దర్శకుడి ఆసక్తికర అభిప్రాయంతో ఈ బజ్ మరింత పెరిగే అవకాశముంది. రాబోయే రోజుల్లో ఈ విషయంపై మరిన్ని అప్‌డేట్స్ వచ్చినా ఆశ్చర్యం లేదు. ఇకపోతే మహావతార్ నరసింహ సినిమా మరో మైలురాయిని చేరుకుంది. దేశంలోని యానిమేటెడ్ సినిమాల్లో చరిత్ర సృష్టించింది. హోంబలే ఫిల్మ్స్ బ్యానర్‌పై వచ్చిన ఈ సినిమా 8 రోజుల్లోనే రూ. 60.5 కోట్లు- వసూళ్లను సొంతం చేసుకుంది. ఈ విషయాన్ని తెలుపుతూ నిర్మాణసంస్థ ఓ పోస్టర్‌ను విడుదల చేసింది. దేశంలో అత్యధిక వసూళ్లు సాధించిన సినిమాగా రికార్డు నెలకొల్పిందని పేర్కొంది. 8 రోజుల్లోనే ఈ ఘనతను సాధించడం ఆనందంగా ఉందని తెలిపింది. మరోవైపు అమెరికాలోనూ ఈ సినిమా ఆదరణ సొంతం చేసుకుంటోంది. వన్ మిలియన్ డాలర్ల క్లబ్‌లో చేరిందని అక్కడి నిర్మాణసంస్థ వెల్లడించింది. ఇది డివైన్ బ్లాక్‌బస్టర్ అని పేర్కొంది.

# రెండోభాగం మరింత ఆసక్తిగా ఉంటుంది

## కింగ్డమ్ సీరియల్‌పై విజయ్ దేవరకొండ

విజయ్ దేవరకొండ కథానాయకుడిగా నటించిన 'కింగ్‌డమ్' చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులను అలరిస్తూ భారీ వసూళ్లను రాబడుతోంది. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో సత్యదేవ్, భాగ్యశ్రీ బోర్సే, వెంకటేష్ ముఖ్య పాత్రలు పోషించారు. భారీ అంచనాల నడుమ జూలై 31వ తేదీన విడుదలైన 'కింగ్‌డమ్' చిత్రం.. విమర్శకుల ప్రశంసలతో పాటు-, ప్రేక్షకులను మెప్పు పొందుతోంది. అన్నదమ్ముల అనుబంధం నేపథ్యంలో గ్యాంగ్ స్టర్ డ్రామాగా తెరకెక్కిన ఈ సినిమా.. వెండితెరపై ఓ కొత్త అనుభూతిని కలిగిస్తోందని, విజువల్ గా అద్భుతంగా ఉందని చూసిన ప్రతి ఒక్కరూ చెబుతున్నారు. 'కింగ్‌డమ్' చిత్రానికి ప్రేక్షకుల నుంచి వస్తున్న విశేష స్పందన నేపథ్యంలో.. తాజాగా పాత్రికేయులతో ముచ్చటించిన విజయ్ దేవరకొండ, పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. కేవలం తెలుగు రాష్ట్రాలలో మాత్రమే కాకుండా.. ఇతర రాష్ట్రాల్లో, ఓవర్సీస్ లో విశేష స్పందన లభిస్తుంది. ముఖ్యంగా మలయాళంలో ఈ స్థాయి స్పందన ఊహించలేదు. మలయాళ వెర్షన్ విడుదల చేయకపోయినా.. అక్కడి ప్రేక్షకులు ఇంతటి ప్రేమ చూపించడం చాలా ఆనందంగా ఉందని విజయ్ అన్నారు. కెరీర్ ప్రారంభంలో సినిమా హిట్ అయితే సెలెబ్రేట్ చేసుకోవాలనే ఆలోచన ఉండదు. ఎందుకంటే ఒక సినిమా హిట్ అయితే ఇంకో సినిమా చేసే అవకాశం వస్తుందని ఆశ ఉంటుంది. పెళ్లి చూపులు హిట్ అయినప్పుడు.. ఇంకొన్ని అవకాశాలు వస్తాయని ఆనందపడ్డాను. కానీ, ఇప్పుడు అలా కాదు. సినిమా హిట్ అయితే ఆనందం కంటే కూడా మరిన్ని మంచి సినిమాలు చేయాలనే బాధ్యత ఎక్కువగా ఉంటుంది. ప్రతి ఒక్కరికీ సినిమా విడుదలకు ముందు ఎంతో కొంత ఒత్తిడి ఉంటుంది. కింగ్‌డమ్ విడుదలకు ముందు మాక్కూడా ఆలాంటి ఒత్తిడి ఉంది. ఎప్పుడైతే మొదటి షో పూర్తయ్యి, పాజిటివ్ వచ్చిందో.. అప్పుడు చాలా సంతోషం కలిగిందన్నారు. గౌతమ్ కుటుంబ బంధాలను, ఎమోషన్స్ ని డీల్ చేసే విధానం నాకు ఇష్టం. అన్నదమ్ముల అనుబంధం నేపథ్యంలో గ్యాంగ్ స్టర్ డ్రామా అనే ఐడియా గౌతమ్ చెప్పినప్పుడు నాకు చాలా ఆసక్తికరంగా అనిపించింది. జెర్సీ లాంటి ఎమోషనల్ జర్నీలో కూడా మనకు హై ఇచ్చే మూమెంట్స్ ఉంటాయి. గౌతమ్ కి ప్రతి విషయం మీద పట్టు- ఉంటుంది. హీరో పాత్ర, షాట్ కంపోజిషన్, మ్యూజిక్ ఇలా ప్రతిదాని మీద ఎంతో శ్రద్ధ తీసుకుంటాడు. కింగ్‌డమ్ కోసం ఆసక్తికర కథనం రాశాడు. ఇందులో ఏదో యాక్షన్ సన్నివేశం పెట్టాలి కదా అన్నట్టుగా ఎక్కడా పెట్టలేదు. దాని చుట్టూ బలమైన ఎమోషన్ ఉండేలా చూసుకున్నాడు.ఈ కథలో చాలా లేయర్స్ ఉన్నాయి. అన్నదమ్ముల అనుబంధం నేపథ్యంలో ప్రధానంగా కథ ఉంటుంది. కానీ, ఇందులో దేశభక్తికి సంబంధించిన అంశముంది. అలాగే, ఒక తెగకు చెందిన నాయకుడి గురించి ఉంటుంది. ఇలా ఇన్ని అంశాలను ఒకే భాగంలో చెప్పడం సాధ్యంకాదు. అందుకే రెండు భాగాలుగా చెప్పాలని నిర్ణయించు కున్నాము. తన అన్నయ్య శివ కోసం సూరి చేసిన ప్రయాణాన్ని మొదటి భాగంలో చూశాం. రెండవ భాగానికి సంబంధించి గౌతమ్ దగ్గర గొప్ప గొప్ప ఆలోచనలు ఉన్నాయి. మొదటి భాగంతో పోలిస్తే రెండవ భాగంగా ఇంకా అద్భుతంగా ఉండబోతుందని వివరించాడు.





# అవార్డు గ్రహీతలకు చిరంజీవి శుభాకాంక్షలు

71వ జాతీయ చలనచిత్ర అవార్డుల్లో ఏడు కేటగిరీల్లో తెలుగు సినిమాకు అవార్డులు వరించాయి. బాలకృష్ణ కథానాయకుడిగా, అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందిన 'భగవంత్ కేసరి' చిత్రం 'ఉత్తమ ప్రాంతీయ తెలుగు చలనచిత్రం' అవార్డును గెలుచుకుంది. అలాగే ప్రశాంత్‌వర్మ దర్శకత్వంలో రూపొందిన మైథలాజికల్ సోషియో ఫాంటసీ 'హను-మాన్'.. ఉత్తమ యానిమేషన్ విజువల్ ఎఫెక్ట్స్ విభాగం లో ఉత్తమ చిత్రంగా ఎంపికైంది. 'బేబీ'కి బెస్ట్ స్క్రీన్‌ప్లే, బెస్ట్ సింగింగ్ అవార్డులు దక్కాయి. ఉత్తమ బాలనటి కేటగిరిలో 'గాంధీతాత చెట్టు-' సినిమా నుంచి సుకృతివేణి అవార్డుకు ఎంపికైంది. తెలుగు చిత్రాలు సత్తా చాటిన నేపథ్యంలో పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఈ క్రమంలో మెగాస్టార్ చిరంజీవి తన సోషల్ మీడియాలో జాతీయ అవార్డ్ గ్రహీతలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ పోస్ట్ చేశారు. 'తెలుగు టాలెంట్, తెలుగు సినిమాలు ఈసారి పదికి పైగా విభాగాల్లో అవార్డులు గెలుచుకోవడం చూసి ఎంతో గర్వంగా ఉంది.. ' అంటూ పోస్ట్ లో పేర్కొన్నారు. అలానే బాలయ్య నటించిన భగవంత్ కేసరి చిత్ర బృందానికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. అలానే తన పోస్ట్‌లో అవార్డులు గెలుచుకున్న వారికి సంబంధించిన లిస్ట్ కూడా పెట్టారు. తెలుగు సినిమా విజేతలకు ప్రత్యేక అభినందనలు. భారతీయ సినిమాకి ఈ అవార్డులు మరింత ప్రోత్సాహాన్ని ఇస్తాయని చిరు అన్నారు.





## శ్రీ మఠంలో నిత్య పూజలకు విరామం



మంత్రాలయం( విజయసారథి ):మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో మం గళవారం ఏకాదశి సందర్భంగా నిత్యపూజలకు విరామం కల్పించారు. పంచామృతాభిషేకం, పట్టు వస్త్రాల సమర్పణ, బంగారు కవచాల అలంకరణలు జరగవని అర్చకులు తెలిపారు. పరిమళ ప్రసాదం, అన్నప్రసాద వితరణ సైతం ఉండదని పేరొ క్నారు. ఉదయం యథావిధిగా పూజలు ప్రారంభమవుతాయని చెప్పారు.

## యువగతం పాదయాత్ర బుక్ లెట్ ఆవిష్కరించిన జిల్లా పార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి

కర్నూలు(విజయసారథి):2019లో రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రిగా వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి పదవీ బాధ్యతలు తీసుకున్న తర్వాత రాష్ట్రంలో తుగ్లక్ పాలన కొనసాగించారు. ఎటుచూసినా అరాచకం, హత్యలు, మహిళలపై హత్యాచారాలు వై.ఎస్.ఆర్.సి.పి కొనసాగించిన అరాచక పాలన వ్యవస్థల నిర్వీర్యం ప్రశ్నిస్తే అరెస్టులు ఎక్కడ చూసినా మాఫియాలు, ఇసుక, మద్యం, మైనింగ్ భూ దందాలు వంటివి పరిపాటిగా మారాయి, దీనితో విసికి వేసాగిపోయిన రాష్ట్ర ప్రజలు తమకు ఎవరు రక్షణ కలిస్తారానని ఎదురు చూశారు. ఇలాంటి తరుణంలో తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నేను మీకు అండగా ఉంటానని మీకంటూ ముందుకు వచ్చి ప్రజలకు మనో ధైర్యాన్ని కల్పించడం కోసం, 2023 జనవరి 27న కుప్పం నుండి యువగళం పేరుతో రాష్ట్ర వ్యాప్త పాదయాత్రకు నాంధి పలికారని కర్నూలు పార్ల మెంట్ పార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి తెలియజేశారు.మంగళవారం జిల్లా పార్టీ కార్యాలయంలో యువగళం పాదయాత్రకు సంబందించిన పుస్తకాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ నారా లోకేష్ పాదయాత్ర దాదాపుగా రాష్ట్రం మొత్తం 4123 కి.మీ మేర కొనసాగింది, ఇందులో భాగంగా నియోజకవర్గములలో రాష్ట్రంలో వివిధ నియోజకవర్గములలో వారి పాదయాత్ర కొనసాగింది. ఇందులో భాగంగా వారు ఏ నియోజక వర్గంలోకి అడుగిడిగిన సంధర్భంగా, ఆయా నియోజకవర్గములలో ఉన్న పార్టీ నాయకులు, వారి పర్యటన కార్యక్రమము నియోజకవర్గంలో పారంభమైనది మొదలికొని, ఆ నియోజకవర్గం పూర్తి అయ్యేంత వరకు వారితో పాదయాత్రలో పాల్గొని ప్రజలతో మమేకమై, వారి వారి సమస్యలను తెలుసుకొని కూళంశకంగా నివేధికలను తయారు చేసుకోవడం జరిగింది. అందులో ముఖ్యమమై ఘట్టాలను ఒక పుస్తకం రూపంలో ప్రచురితం చేసి జిల్లాలలకు పంపడం



జరిగిందని జిల్లా పార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి వివరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి ఆకెపోగు ప్రభాకర్, విజయకుమార్, పుల్లయ్య, పి.హనుమంతరావు చౌదరి, ఎల్.వి. ప్రసాద్, అమర్నాథ్ రెడ్డి, ఆదాము మొదలగు వారు పాల్గొన్నారు.

## మాధవరం స్టీల్ ఫ్యాక్టరీ వద్ద కార్మికుల ధర్నా



మంత్రాలయం(విజయసారథి):మంత్రాలయం మండలం మాధవరం మారుతి స్టీల్ ఫ్యాక్టరీ వద్ద మంగళవారం కార్మికులు ఆందోళనకు దిగారు. స్థానిక కార్మికులను దశలవారీగా తొలగిస్తున్నారని ఆరోపిస్తూ ఫ్యాక్టరీ ప్రధాన ద్వారం వద్ద ధర్నా నిర్వహించారు. ఫ్యాక్టరీ నష్టాల్లో ఉందని పేర్కొంటూ స్థానికుల తొలగింపు సబబు కాదని, వారి స్థానంలో ఇతరులను నియమించడం అన్యాయం అని పేర్కొన్నారు.

## దివ్యాంగులు పారా అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొని తమ సత్తా చాటాలి

రాష్ట్రస్థాయి 6వ జూనియర్ ,సబ్ - జూనియర్ పారా అథ్లెటిక్స్ పోటీల గోడ పత్రికను ఆవిష్కరించిన విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఎం,ఎన్ హరీంద్రప్రసాద్ ఐఏఎస్.



విశాఖపట్నం(విజయసారథి):విశాఖపట్నం వేదికగా పోలీస్ బ్యారక్స్ గ్రౌండ్ నందు ఆగస్టు 9 తేదీన ప్రారంభం కానున్న రాష్ట్ర స్థాయి 6వ జూనియర్ ,సబ్ – జూనియర్ పారా అథ్లెటిక్స్ పోటీల గోడ పత్రికను విశాఖపట్నం జిల్లా కలెక్టర్ హరీంద్రప్రసాద్ ఐఏఎస్ మంగళవారం నాడు ఆవిష్కరించారు. పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారి ఆధ్వర్యంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారి సహకారంతో ఈ రాష్ట్ర స్థాయి పారా అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గారు మాట్లాడుతూ విశాఖపట్నం వేదికగా జరిగే ఈ పోటీలకు అన్ని జిల్లాల నుండి పారా క్రీడాకారులు రావాలని పిలుపునిచ్చారు. అలాగే ఇక్కడ ఉత్తమ ప్రతిభ కనబరచి జాతీయ స్థాయి జూనియర్ ,సబ్ – జూనియర్ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ కు ఎంపిక అవ్వాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి ఎస్. వెంకటేశ్వరరావు, పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కార్యదర్శి శ్రీ,, వి.రామస్వామి, విశాఖపట్నం అధ్యక్షురాలు శీతల్ మదన్, గుంటూరు జిల్లా సెక్రటరీ వై. శ్రీనివాస్ గౌడ్, పారా స్పోర్ట్స్ సభ్యులు టి రాము, జె. సత్యనారాయణ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన వైద్యసేవ అందాలి

– జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి ఆగస్టు5, ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రనీ తోపాటు, పెద్దపల్లి పట్టణం రంగంపల్లి లోని బస్తీ దావాఖానాను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రికి వస్తున్న ఔట్ పేషెంట్ వివరాలు, ల్యాబ్ లో జరుగుతున్న వ్యాధి నిర్ధారణ పరీక్షలు, ఫార్మసి విభాగంలో అందుబాటులో ఉన్న మందుల వివరాలు, డెంగ్యూ కేసులు, పి. హెచ్.సి పరిధిలో జరుగుతున్న ప్రసవాల సంఖ్య మొదలగు అంశాలను కలెక్టర్ తెలుసుకొని అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ బస్తీ దావాఖానాలో షుగర్ పరీక్షించేందుకు గ్లుకో మీటర్ మంజూరు చేస్తామని అన్నారు. ఎన్.సి.డి రోగులకు ప్రతి నెలా మందులు సరఫరా చేయాలని అన్నారు. గర్రెపల్లి పి. హెచ్.సి ఆసుపత్రిలో ఉన్న సి.బి.పి మెషిన్ మరమ్మత్తు మూడు రోజుల్లో చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాల ల్లో వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, డెంగ్యూ ,మలేరియా, చికెన్ గున్యా వంటి సీజనల్ వ్యాధుల లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికి వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆయన వెంట డాక్టర్లు రామకృష్ణ, స్వప్న, సింధూజ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి: ఏపీడబ్ల్యూజే



మంత్రాలయం(విజయసారథి):మంత్రాలయం మండల కేంద్రంలో మంగళవారం జర్నలిస్టుల హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏపీడబ్ల్యూజే ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎమ్మార్వో రమాదేవికి అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అధ్యక్షుడు జయరాజ్ మాట్లాడుతూ జర్నలిస్టులకు నూతన అక్రిడేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరారు.

## ట్రాలీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడుని సన్మానించిన యూత్ కాంగ్రెస్ నాయకులు

మంథని ఆగస్టు5, మంథని ట్రాలీ ఓనర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన ఎండి.సల్మాన్ ను మంథని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాదుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో మంగళవారం శాలువతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.లక్కేపూర్ గ్రామానికి చెందిన ఎండి.సల్మాన్ మంథని మండలం ట్రాలీ ఓనర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడిగా ఓటింగ్ ద్వారా భారీ మెజార్టీతో గెలుపొందడం జరిగిందని ఇలాంటి ఉన్నతమైన పదవులు మరెన్నో పొందాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాం అని శ్రీకాంత్ అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది ఆర్ల నాగరాజు,యూత్ కాంగ్రెస్ నాయకులు ఎరుకల రమేష్ బాబు, సూరయ్య పల్లి యూత్ ప్రెసిడెంట్ విజయ్, ఎరుకల సురేష్, పోరండ్ల రంజిత్, ఆర్ల విఖిల్ తదితరులు పాల్గొన్నారు

## అసంఘటిత కార్మికుల రక్షణకు చర్యలు

పట్టణాల్లో ఇంటిగ్రేటెడ్ కార్మిక భవనాల నిర్మాణం

కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్

విజయవాడ,ఆగస్టు 5: కార్మికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది. భవన నిర్మాణ, ఇతర రంగాల కార్మికుల, వారి కుటుంబాల సంక్షేమమ ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని కార్మిక, కర్మాగార, బాయిలర్స్ మరియు వైద్య బీమా సేవల శాఖామంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ ఇతర కార్మికుల సంక్షేమశాఖ కార్యాలయంలో కార్మిక సంక్షేమ బోర్డు సమావేశం మంగళవారం నిర్వహించారు. సమావేశానికి హజరైన మాట్లాడుతూ అసంఘటిత కార్మికుల రక్షణకు కార్మిక శాఖ అనేక చర్యలు తీసకుంటుందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో కార్మికులు ఊచకోతకు గురయ్యారని, కూటిమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత ఆయా రంగాల కార్మికుల సంక్షేమంకు పెద్దపీట వేశామన్నారు. అందులో భాగంగానే ప్రతి పట్టణంలో అడ్డాకూలీగా రోడ్లపై గంటల తరబడి నిరీక్షించే పరిస్థితి రాకుండ వారి కోసం వక్కా భవనాలను నిర్మించాలని ప్రతిపాదనను బోర్డు సమావేశంలో తీసుకున్నామన్నారు. పైలట్ ప్రాజెక్ట్ గా విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి నగరాల్లో ఇంటిగ్రేటెడ్ కార్మిక భవనాలను నిర్మించనున్నామని, క్రమంగా ప్రతి నియోజకవర్గంలో ఒక భవనం నిర్మించేలా ప్రణాళికలు సిద్ధం చేశానమన్నారు. అంతేకాకుండ కార్మకులు, వారి కుటుంబ సభ్యులు నైపుణ్యం పెంచే విధంగా వారికి



నైపుణ్య శిక్షణ అందించనున్నామన్నారు. అలాగే ప్రతి ప్యాక్టరీలో ఒక చేయాలన్న ఆలోచన చేస్తున్నామని, దీంతో ప్రమాదాల సంఖ్య క్రమంగా తగ్గుముఖం పడతాయన్నారు. ఇందుకోసం యూనివర్సిటీ–లతో ఎంఓయు చేసుకున్నామని వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారల్లో నమ్మకం పెరిగిందని, పరిశ్రమల స్థాపనకు పారిశ్రామికవేత్తలు తరలి వస్తున్నారని, దీంతో మన రాష్ట్రంలో కార్మికులకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయన్నారు.

## మంత్రులకు రాఘవుడి ఆహ్వాన పత్రాలు



మంత్రాలయం(విజయసారథి):మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి ఆరాధన ఉత్సవాలకు రావాలని మంత్రులు పయ్యావుల కేశవ్, కాలవ శ్రీనివాసులు, ప్రభుత్వ మాజీ సలహాదారుడు సజ్జల రామకృష్ణకు శ్రీ మఠం సహాయ మేనేజర్ ఐపీ నరసింహమూర్తి ఆహ్వాన పత్రిక ఇచ్చారు. ఈనెల 8 నుంచి 14వ తేదీ వరకు ఆరాధన ఉత్సవాలు ఉంటాయని వారికి వివరించారు. శ్రీ మఠం పీఠాధిపతి ఇచ్చిన మంత్రాక్షితలు, రాఘవేంద్ర స్వామి జ్ఞాపికను ఇచ్చి సన్మానించారు.

## ఫిజిక్స్ గెస్ట్ ఫ్యాకల్టీ నియామకం కొరకు దరఖాస్తుల ఆహ్వానం

మంథని ఆగస్టు5, మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫిజిక్స్ ను (భౌతికశాస్త్రం) బోధించడానికి ఆసక్తి ఉండి అర్హత కలిగిన అభ్యర్థుల నుండి ఖాళీ గా ఉన్న ఒక గెస్ట్ ఫ్యాకల్టీ నియామకం కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జై కిషన్ ఓఝా తెలిపారు. కళాశాలలో ఫిజిక్స్ బోధించే ఒక్క పోస్టు ఖాళీగా ఉందని,ఎమ్మెస్సీ ఫిజిక్స్ సబ్జెక్ట్ లో కనీసం 55శాతం, ఎస్సీ,ఎస్టీలుఅభ్యర్థులు 50శాతం మార్కులు పొంది ఉండాలన్నారు. సంబంధిత సబ్జెక్టు ఎమ్మెస్సీ ఫిజిక్స్ లో ఎన్ఈటి/ ఎస్ఈటి/ ఎస్ఎల్ఈటి / పీహెచ్డీ కలిగిన అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని తెలిపారు.డిగ్రీ కళాశాలలో బోధనానుభవం ఉన్న వారికి కూడా తగిన ప్రాధాన్యత ఇవ్వబడుతుందని ఆసక్తి ఉన్న మరియు అర్హతలు కలిగిన అభ్యర్థులు వారి విద్యార్హతలను తెలియజేసే సర్టిఫికెట్స్ నకలు కాపీ తో పాటు ఫోటో అంటించిన వారి బయో డేటా ఫారం ను కళాశాల కార్యాలయంలో ఈ నెల12న సాయంత్రం దరఖాస్తులను పరిశీలించి షార్ట్ లిస్ట్ చేసిన తరువాత ఫోన్ ద్వారా మరియు మెసేజ్ ద్వారా తెలియజేయబడునని, ఇంటర్వ్యూ రోజు అభ్యర్థులు వారి ఒరిజినల్ సర్టిఫికెట్స్ తీసుకొని ఉదయం 10:00 గంటల వరకు, కాలేజీ నందు రిపోర్టు చేయగలరని ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జై కిషన్ ఓఝా తెలియజేశారు.

## నానో యూరియా వాడకంపై చిన్నబీరవల్లిలో రైతులకు క్షేత్ర ప్రదర్శన

బోనకల్లు, ఆగస్టు 05 : బోనకల్లు మండల పరిధిలోని చిన్నబీరవల్లి గ్రామంలో నానో యూరియా వాడకంపై రైతులకు క్షేత్ర ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి పసునూరి వినయ్ కుమార్ మాట్లాడుతూ.. సాధారణ యూరియాలో నత్రజని వినియోగ సామర్థ్యం 30 నుండి 40 శాతం ఉంటుందన్నారు. నానో యూరియా పిచికారి చేయడం వల్ల 80 నుంచి 85 శాతం వరకు నత్రజని వినియోగ సామర్థ్యం ఉంటుందని తెలిపారు. నానో యూరియా, నానో డీఏపీ కొన్ని రకాల పురుగుమందులతో కలిపి కూడా పిచికారి చేసుకోవచ్చున్నారు. ఈ విధంగా చేయడం వల్ల రైతులకు ఖర్చు కూడా ఆదా అవుతుందన్నారు.ఇది మొక్కల నత్రజని అవసరాన్ని సమర్ధవంతంగా తీరుస్తూ, ఆకులలో కిరణజన్య సంయోగక్రియను పెంచుతుందన్నారు. వేర్లలో కణజాలమును వృద్ధి చెందిస్తుందన్నారు.

## రిపేర్‌లో ఏఎంఆర్‌పీ మోటార్లు .. చెరువులు నింపలేం : కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ, ఆగస్టు 05 : ఏఎంఆర్పీ కాల్వల ద్వారా ఎట్టి పరిస్థితుల్లో చెరువులు నింపడం జరగదని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ఏఎంఆర్పీ కాల్వలకు సాగునీరందించే నాలుగు మోటర్లకు గాను ఒక మోటారు రిపేర్‌లో ఉండటం, మరో మోటారు ట్రిప్ అవుతుండడం వల్ల పూర్తి స్థాయిలో నీరు రావడం లేదని తెలిపారు. ఏఎంఆర్పీ కాల్వల ద్వారా సాగునీరు అందించే విషయమై మంగళవారం ఆమె తన క్యాంప్ కార్యాలయంలో ఇరిగేషన్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఏఎంఆర్పీ కాల్వల ద్వారా నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం వారబంది పద్ధతిలో సాగునీరు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇందుకు గాను తగు చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులను ఆమె ఆదేశించారు.ముఖ్యంగా ఉదయ సముద్రం నుండి 100 క్యూసెక్కుల నీరు తక్కువగా వస్తున్నదన్నారు. మోటారు మరమ్మతుకు సమయం పట్టే అవకాశం ఉన్నందున, సాగునీటి సమస్య ఉత్పన్నం కాకుండా ఉదయ సముద్రం నుండి 50 క్యూసెక్కుల నీటిని కుషన్ పెంచి విడుదల చేయడం జరుగుతుందని, అదనంగా ఒకరోజు ఇలాగే కొనసాగించాలని చెప్పారు. ప్రస్తుతం ఆయకట్టుకు మాత్రమే సాగునీటిని అందించడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. నిర్దేశించిన నాలుగు నెలల సమయం వరకు ఎట్టి పరిస్థితుల్లోనూ చెరువులను నింపడం జరగదన్నారు. నాలుగు మోటర్లు పూర్తిస్థాయిలో పనిచేసి, అనుకున్న మేర సాగునీరు వస్తే చెరువులను నింపడం జరుగుతుందన్నారు.నాలుగో మోటారు మరమ్మతు తర్వాత బుధవారం నుండి పనిచేస్తుందని, అప్పుడు పూర్తిస్థాయిలో సాగునీటిని అందించడం జరుగుతుందని తెలిపారు. నాలుగు మోటార్లు పూర్తిస్థాయిలో పనిచేసిన తర్వాత ముందే నిర్దేశించిన ప్రకారం ఆయా డిస్ట్రిబ్యూటరీల ద్వారా నిరంతరం సాగు నీటిని ఎలాంటి అవరోధం లేకుండా ఒక ప్రణాళిక ప్రకారం ఇవ్వాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. కాగా ఏఎంఆర్పీ హెచ్ ఎల్ సి, ఎల్ ఎల్ సి ల ద్వారా సాగు నీరు అందించేందుకు షెడ్యూల్ రూపొందించినట్లు వెల్లడించారు. గత నెల 28 నుండి నవంబర్ 24వ తే దీ వరకు కాల్వల ద్వారా సాగునీరు ఇచ్చేలా షెడ్యూల్ రూపొందించినట్లు ఇరిగేషన్ అధికారులు తెలిపారు.

# పి4 లో భాగంగా... బంగారు కుటుంబంలోని విద్యార్థికి రూ. 50వేలు ఆర్థిక సాయం అందజేసిన ప్రభుత్వ ఉపాధ్యాయ మార్గదర్శకులుఖ

నంద్యాల(విజయసారథి):పి4 లో పథకం అమలులో భాగంగా... నంద్యాల పట్టణం బొమ్మల సత్రం క్రాంతి నగర్ కు చెందిన పేద బంగారు కుటుంబంలోని విద్యార్థి ఎం.రోహన్ సాయి వార్షిక హాస్టల్ ఫీజు నిమిత్తం రూ.50వేల ఆర్థిక సాయం అందజేసిన ప్రభుత్వ ఉపాధ్యాయులైన మార్గదర్శుల దాతృత్వం అభినందనీయమని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం కలెక్టరేట్ లోని తన చాంబర్లో ఆర్థిక సహాయం చెక్కును తల్లిదండ్రుల సమక్షంలో కలెక్టరు చేతుల మీదుగా విద్యార్థికి అందజేశారు.వివరాలలోకి వెళితే నంద్యాల పట్టణం బొమ్మల సత్రం క్రాంతి నగర్ కు చెందిన మారెళ్ళ రమేష్ నాయుడు, మారెళ్ళ లక్ష్మి దపతులకు ఇద్దరు పిల్లలు. రమేష్ నాయుడు పక్షవాతంతో ఎలాంటి ఉపాధి లేకుండా ఉన్నారు. వీరి భార్య కుటుంబ పోషణ కోసం క్రాంతి నగర్ రామాలయంలో స్వీపర్ గా పని చేస్తోంది. వీరి పెద్ద కుమారుడు మారెళ్ళ రోహన్ సాయి కష్టపడి చదివి పాలిటెక్నిక్ డిప్లొమాలో 94 శాతం పర్సంటేజ్ తెచ్చుకున్నారు. 2025 ఎంసెట్ లో ఉత్తీర్ణత పొంది విజయనగరం ఎంవిజీఆర్ ఇంజనీరింగ్ కాలేజి లో బిటెక్ 2వ సంవత్సరంలో ఉచిత సీటు పొందారు. అయితే అక్కడి హాస్టల్ లో ఉండడానికి వార్షికంగా రూ.50వేలు కట్టాలి. వీరి కుటుంబ పరిస్థితి తెలుసుకున్న క్రాంతినగర్ కు చెందిన దంపతులు.. కె. సాంబశివుడు, కె.శివకుమారిలు ప్యాపిలి మండలం నేరేడుచర్ల గ్రామం ఎంపిపిఎస్ ప్రధానోపాధ్యాయుడుగా మరియు పాణ్యం మండలం మద్దూరు గ్రామం ఎంపిపిఎస్ ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్నారు. బాగా చదువుతున్న ఆ విద్యార్థిని ప్రోత్సహించడానికి మరియు ఆ కుటుంబాన్ని దత్తత తీసుకోవడానికి ఇద్దరు ప్రభుత్వ టీచర్లు మార్గదర్శకులుగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రూ.50వేల చెక్కును కలెక్టర్ చేతులమీదుగా ఎం.రోహన్ సాయికి అందించారు. సదరు విద్యార్థి బిటెక్ కాలం పూర్తి అయ్యే వరకు వసతి గృహం ఫీజు చెల్లిస్తామని ఇద్దరు ప్రభుత్వ టీచర్లు కలెక్టరుకు వివరించారు. ఇందుకు వారిరువురిని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఇందులో ఎలాంటి బలవంతం లేదని మార్గదర్శకులుగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన ప్రభుత్వ ఉపాధ్యాయులను స్ఫూర్తిగా తీసుకొని... సమాజంలో ఆర్థికంగా వృద్ధి చెందినవారు దిగువ స్థాయిలో ఉన్న బంగారు కుటుంబాల వారిని దత్తత తీసుకోవడానికి మరింత మంది ముందుకు రావాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు కె. సాంబశివుడు, కె.శివకుమారి, విద్యార్థి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా చేతుల మీదుగా చెక్కు పంపిణీ
### సమాజంలో ఆర్థికంగా వృద్ధి చెందినవారు దిగువ స్థాయిలో ఉన్న వారిని దత్తత తీసుకోవాలి
### స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన ప్రభుత్వ ఉపాధ్యాయ మార్గదర్శులను అభినందించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



# శ్రీ మఠం లో సినీ నటుడు సాయికుమార్

### ఘన స్వాగతం పలికిన శ్రీ మఠం అధికారులు



మంత్రాలయం(విజయసారథి):ప్రముఖ ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనార్థం మంగళవారం సినీ నటుడు సాయికుమార్ విచ్చేశారు.వీరు శ్రీ మఠం కారిడార్ కు చేరుకోగానే ధార్మిక అధికారి శ్రీపతి ఆచార్, సహాయ పీఆర్వో హోన్నాళ్ళి వ్యాసరాజ్ ఆచార్ శ్రీ మఠం సాంప్రదాయ బద్ధంగా ఘన స్వాగతం పలికారు.వీరు ముందుగా గ్రామ దేవత మంచాలమ్మ ను దర్శించుకొని మహా మంగళారతి వంటి విశేష పూజలు చేపట్టారు.అనంతరం శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.వీరికి శ్రీ మఠం పీఠాధిపతి శ్రీ సుభుధేంద్ర తీర్థ స్వామిజీ విఐపి శేషవస్త్రం కప్పి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పీఠాధిపతి పూర్వాశ్రమ కుమారుడు అప్రమేయాచార్, క్రిష్ణా స్వామి,శ్రీ మఠం ద్వారపాలకులు అనంత స్వామి, ప్రకాష్ స్వామి,పవన్ స్వామి, మంత్రాలయం సీఐ రామాంజులు, ఎస్సై శివాంజల్, కానిస్టేబుల్ రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# కిర్లంపూడిఏపియుడబ్ల్యూజె అధ్వర్యంలో నిరసన



కాకినాడ(విజయసారథి):ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఇచ్చిన పిలుపుమేరకు మంగళవారం కిర్లంపూడిలో పాత్రికేయులు నిరసన తెలిపారు. ఆగస్టు 5 న జర్నలిస్టుల డిమాండ్స్ డే గా నిర్వహించాలని రాష్ట్ర సంఘం ఇచ్చిన పిలుపుమేరకు జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం ఏపియు డబ్ల్యుజె సభ్యులు తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టి తహసీల్దార్ చిరంజీవికు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా కిర్లంపూడి మండల అధ్యక్షులు మరియు జిల్లా కమిటీ సభ్యులు గండే కొండారావు(నాని) జిల్లా కమిటీ సభ్యులు నేదూరి లక్ష్మణరావు, వైస్ ప్రెసిడెంట్ ముద్రగడ రమేష్, కోశాధికారి ఆడారి సురేంద్ర, సభ్యులు టీ. వి.వి కృష్ణ, పడాల శివ మరియు పాత్రికేయ మిత్రులు అందరూ పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడిని కలిసిన నాగమధు యాదవ్



న్యూఢిల్లీ/కర్నూలు(విజయసారథి):యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు ఉదయ్ భాను ని దేశ రాజధాని ఢిల్లీలో మంగళవారం కలిసి కృతజ్ఞతలు తెలియజేసిన నూతనంగా ఎన్నికైనటువంటి యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి నాగ మధుయాదవ్ మర్యాదగా పూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నాగమధు మాట్లాడుతూ దేశంలో యూత్ కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా, యువతకు ఉద్యోగ కల్పనకై, సమాజంలో యువత మరియు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై రాజిలేని పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీబలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడతామని, ప్రజల పక్షాన నిలబడి ప్రజా సమస్యలపై పోరాడతామని, దేశంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీని కోరుకుంటున్నారని అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని నాగమధు తెలియజేశారు.

# తల్లిదండ్రులు, వయోవృద్ధుల, సంక్షేమ చట్టం, 2007 విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి

### ఆర్డిఓఅధ్యక్షతన ట్రిబ్యునల్
### డిఆర్ఓ నరసింహులు





తిరుపతి(విజయసారథి):తల్లిదండ్రులు, వయోవృద్ధుల, సంక్షేమ చట్టం, 2007 విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని డిఆర్ఓ నరసింహులు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా విభిన్న ప్రతిభావంతుల, సీనియర్ సిటిజన్స్, ట్రాన్స్ జెండర్ శాఖ ఆధ్వర్యంలో తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్ల నిర్వహణ, సంక్షేమ చట్టం, 2007, మరియు ట్రాన్స్ జెండర్ హక్కుల చట్టం 2019 అమలపై ఒక్క రోజు ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతులు, సీనియర్ సిటిజన్స్ ట్రాన్స్ జెండర్ ల సంక్షేమ శాఖ ఏ డి వినోద్, పీడీ ఐసీడీస్ శ్రీమతి వసంత, ఎస్వీ యూనివర్సిటీ రిటైర్డ్ అసోసియేట్ ప్రొఫెస్సొర్ ఆదినారాయణ రెడ్డి మరియు పాస్ ఎన్జీవో సెక్రటరీ బాలకృష్ణ మూర్తి , తదితరులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ తల్లిదండ్రులు మరియు పిల్లల మధ్య సఖ్యత లేని కారణంగా వారి మధ్య వివాదాలు తలెత్తుతున్నాయన్నారు. శ్రీమంతుల కుటుంబాలో కూడా ఇటువంటి పరిస్థితి చూస్తున్నామన్నారు. తల్లితండ్రుల, వృద్ధుల సంరక్షణలో ఆయా కుటుంబ సభ్యుల బాధ్యత వహించాల్సి ఉందని, తల్లిదండ్రులతో సహా ఎవరైనా సీనియర్ సిటిజన్ తన స్వంత సంపాదన నుంచి లేదా అతని స్వంత ఆస్తి నుంచి తనను తాను కాపాడుకోలేక పోయినప్పుడు ప్రాథమికంగా ఆర్ డి ఓ అధ్యక్షతన ఉన్న ట్రిబ్యునల్ కు ఫిర్యాదు చేయవక్చునని, ఆర్ డి ఓ ద్వారా నోటీసులు అందించి విచారణ చేసి సమస్యను సానుకూలంగా పరిష్కరించడం జరుగుతుందని, సామరస్యంగా పరిష్కారం కాని సమస్యలకు చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వయోవృద్ధులను, తల్లిదండ్రులను, నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత కుమారుల పైన, కుమార్తెల పైన చట్టపరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. సీనియర్ సిటిజన్స్ ఈ చట్టం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. సీనియర్ సిటిజన్, తల్లిందద్రుల ఆహారం, వైద్యం, వసతి, తదితర ప్రాథమిక అవసరాలను నెరవెర్చలేని వారి వారసులకు తల్లిందద్రులు సీనిరయర్ సిటిజన్ల నిర్వహణ, సంక్షేమం చట్టం 2007 ప్రకారం మూడు నెలల వరకు జైలు శిక్ష లేదా రూ.5 వేల జరిమానా విధిస్తారన్నారు. ఇలాంటి సందర్భాల్లో పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేసి, యు/ఎస్ 173 సిఆర్పిసి పై నివేదికను కోర్టుకు దాఖలు చేస్తారు. తల్లితండ్రులను దైవంతో సమానంగా చూడాల్సిన బాధ్యత కుమారులు, కుమార్తెల పై ఉన్నదని తెలిపారు. డివిజన్, మండల, గ్రామ స్థాయిలో ఈ చట్టం పై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ఈ చట్టం ద్వారా వృద్ధుల జీవితం మరియు వారి ఆస్తి రక్షణ కోసం సరళమైన వేగవంతమైన యంత్రాంగాన్ని అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. వృద్ధులు వారి వారసుల నుండి గౌరవ ప్రదంగా ఆహారం, దుస్తులు, వసతి మరియు వైద్య చికిత్స పొందడానికి అవసరమైన చట్ట సవరణలు చేయడం జరిగిందని తెలిపారు. వృద్ధులు లేక తల్లిదండ్రులు వారు పొందాల్సిన హక్కులకు భంగం వాటినట్లయితే సబ్ డివిజనల్ పరిధిలో సివిల్ కోర్టుతో సమానమైన అధికారాలు గల ఆర్ డి ఓ పరిధిలో ట్రిబ్యునల్ లో దరఖాస్తు దాఖలు చేయవచ్చని, స్వయంగా దరఖాస్తు చేయలేని పరిస్థితిలో ఉన్నట్లయితే రిజిస్టర్డ్ సంస్థల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ప్రతి నెల సీనియర్ సిటిజన్ల అవసరాల కోసం వారి వారసులు రూ.10 వేలు గరిష్టంగా అందించాలని ఆదేశించిందని తదుపరి కాలక్రమమైన చట్ట సవరణ ద్వారా ఈ గరిష్ట పరిమితిని తొలగించి ఆదాయ పరిమితులను అనుసరించి నిర్ణయించాలని సూచించింది అని తెలిపారు. వారసులు వారి తల్లిదండ్రుల నుండి ఆస్తులు పొందిన తరుణంలో వారి తల్లిదండ్రులకు అవసరమైన కనీస వసతులు, సంక్షేమం చూసుకోవాల్సిన బాధ్యత ఉంటుందని, నిర్లక్ష్యం వహిస్తే చట్టం ముందు బాధ్యులవుతారని తెలిపారు. నిరుపేద సీనియర్ సిటిజనులకు వసతి ఆహారం వైద్య సంరక్షణ వినోద సౌకర్యాలు అందించడానికి రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి జిల్లాలో కనీసం ఒక వృద్ధాశ్రమాన్ని ఏర్పాటు చేసి నిర్వహించాలని చట్టం పేర్కొంటుందని తెలిపారు. ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వ మరియు ప్రభుత్వ ఎయిడెడ్ ఆసుపత్రులతో పాటు ప్రైవేట్ ఆసుపత్రుల్లో కూడా ప్రత్యేక పడకలు, క్యూలు మరియు సౌకర్యాలు ఏర్పాటుచేసి సరైన వైద్య సహాయాన్ని అందించాలని తెలిపారు.ఎస్వీ యూనివర్సిటీ రిటైర్డ్ అసోసియేట్ ప్రొఫెస్సార్ ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ ట్రాన్స్ జెండర్ హక్కుల చట్టం 2019 ద్వారా ట్రాన్స్ జెండర్ లకు హక్కులు కల్పించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ట్రాన్స్ జెండర్ల సంక్షేమం కోసం పలు కార్యక్రమాలు అమలు చేస్తున్నదని, వాటిని అమలు చేయడంలో జిల్లా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ట్రాన్స్ జెండర్ లను సమాజిక లింగ వివక్షత నుండి కాపాడాల్సిన భాధ్యత ఉందన్నారు.

# ప్రజల మధ్య బర్త్ డే వేడుకలు జరుపుకోవడం నా అదృష్టం.. రాష్ట్ర మంత్రి టీజీ భరత్

### కర్నూల్లో ఘనంగా టీజీ భరత్ జన్మదిన వేడుకలు


కర్నూలు(విజయసారథి):ప్రజల మధ్య బర్తే వేడుకలు చేసుకోవడం సంతోషంగా ఉందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. కర్నూల్ లో మంత్రి టీజీ భరత్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. కుటుంబ సభ్యులు, ఆయన అభిమానులు, వివిధ పార్టీల నాయకులు బర్తే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూల్ లోని వివిధ వార్డుల్లో తిరుగుతూ నాయకులు ప్రజలతో కలిసి బర్తే వేడుకలు జరుపుకుంటున్నట్లు ఆయన తెలిపారు. తన జన్మదిన వేడుకలను పురస్కరించుకొని అన్నదానం, రక్తదానం, ఇతర సేవా కార్యక్రమాలు నిర్వహించడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తోందన్నారు.ప్రత్యేక పూజలు: మంత్రి టీజీ భరత్ స్వగృహంలో వేద పండితులు వేద మంత్రాలతో ఆశీర్వదించారు. ఆ తర్వాత జిల్లా గోరక్షణ మహా సంఘం గోశాలలో టీజీ భరత్ కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. గోమాతకు నమస్కారం చేసి ప్రదక్షిణలు చేశారు. అనంతరం ముస్లిం సోదరులు ప్రార్థనలు చేశారు. ఓల్డ్ బస్టాండులోని ఓపెన్ ఎయిర్ థియేటర్ లో పాస్టర్లు ప్రార్థన చేసారు. అనంతరం చిన్న అమ్మవారి శాలలో మంత్రి ప్రత్యేక పూజలు చేశారు.సేవా కార్యక్రమాలు:పెద్ద మార్కెట్ లోని చేపల మార్కెట్ వద్ద టీడీపీ నాయకులు చేపల రమేష్ ఆధ్వర్యంలో చీరల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి టీజీ భరత్ పాల్గొని మహిళలు, వృద్ధులకు చీరలను పంపిణీ చేశారు. డి.వి.ఆర్ సంస్థల తరుపున గోశాలకు ట్రాక్టరును మంత్రి టీజీ భరత్ చేతుల మీదుగా వెంకటేశ్వర రెడ్డి అందించారు.అనంతరం సి.క్యాంపులో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఆ తర్వాత శ్రీరామ్ నగర్లో ఏర్పాటు చేసిన రక్తదాన కార్యక్రమాన్ని మంత్రి టీజీ భరత్ ప్రారంభించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని టీజీ భరత్ ప్రారంభించారు. అనంతరం కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో స్ట్రెచర్స్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం మౌర్య ఇన్ లో పేపర్ ప్లేట్స్ మ్యానుఫ్యాక్చరింగ్ మిషన్లను మహిళలకు మంత్రి టీజీ భరత్ పంపిణీ చేశారు.అంతకుముందు కొండారెడ్డి బురుజు వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 1, 2, 10, 11, 12, 48, 49, 50, 51, 52 వార్డుల నాయకులు, కార్యకర్తలు వచ్చి మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. గజమాల వేసి అనంతరం కేక్ కట్ చేయించారు. జమ్మిచెట్టు ప్రాంతం, సి.క్యాంపు టీజీవీ కళా క్షేత్రంలో ప్రాంతంలో వద్ద ఏర్పాటు చేసిన సభలో మంత్రి టీజీ భరత్ పాల్గొని విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. 4, 5, 6, 7, 8, 9, 14, 15, 16, 17, 18, 22, 23, 24, 25 వార్డుల నాయకులు, కార్యకర్తలు వచ్చి మంత్రి టీజీ భరత్ కు శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.



# దేశానికే ఆదర్శంగా పి4 అమలు..!

### జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

కడప(విజయసారథి):రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పీ4 కార్యక్రమం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని, అదే కాంక్షతో జిల్లాలో కూడా అమలు చర్యలు పటిష్టం చేయాలని చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో పీ4 పై వీడియో కాన్ఫరెన్సు ద్వారా.. అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్.డా. శ్రీధర్ చెరుకూరి, జేసీ అదితిసింగ్, సంబందిత అధికారులు హాజరయ్యారు.ముఖ్యమంత్రి విసి ముగిసిన అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి అదేశాలా మేరకు జిల్లాలో ఈ నెల 19వ తేదీ నుంచి పీ4 అమలు చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆకాంక్ష మేరకు జిల్లాలో పేదరిక నిర్మూలనకు చేపడుతున్న పీ4 లక్ష్యాన్ని 2029 నాటికి సాకారం చేసేలా జిల్లాలో చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. “పేదరిక నిర్మూలనలో భాగంగానే పీ4 కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతోందని.. బంగారు కుటుంబాలకు మెరుగైన జీవన ప్రమాణాలే లక్ష్యమన్నారు. సమాజానికి తిరిగి ఇవ్వాలన్నదే ప్రధాన ఉద్దేశంతో మార్గదర్శుల నుంచి అందే చిన్న ఆసరా పేదలకు కొండంత అండ అవుతుందన్నారు. అదే స్ఫూర్తితోనే అవనిగడ్డ నియోజకవర్గానికి చెందిన పారిశుద్ధ్య కార్మికురాలు పల్లెకుంట హేమలత మార్గదర్శిగా మారి ఓ వృద్ధురాలిని ఆదుకుంటోందనే విషయాన్ని ఉదహరిస్తూ.. ఆ చిన్న సాయమే మార్గదర్శులకు గొప్ప స్ఫూర్తి అన్నారు. స్పందించే మనస్సు ఉంటే... పేదల్ని ఆదుకునేందుకు మానవత్వం చూపుతూ ముందుకు వస్తారన్నారు. డబ్బుతో పాటు.. సాయం చేసే వారు కూడా మార్గదర్శులే అని.. ఆ దిశగా మార్గదర్శులను ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కడప మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి, కడప, జమ్మలమడుగు ఆర్డీవోలు జాన్ ఇర్విన్, సాయిశ్రీ, డిఆర్డీఏ పీడి రాజ్యలక్ష్మి, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి చంద్ర నాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com